జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం | 27 | ఆగస్టు | 2025 | పేజీలు: 14

# చేవెళ్ల మున్సిపాలిటీలో డబ్బాల తొలగింపు

## పార్టీ జెండాలు కూడా నేలమట్టం

## పోలీసు పహారాలో అధికారుల చర్యలు

## విగ్రహాలను వదిలేయడంపై విమర్శలు



చేవెళ్ల ఆగస్టు 26(ప్రజా జ్యోతి): సోమవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో కూరగాయల దుకాణం ముందు సిమెంట్ ట్యాంకర్ బైక్ ఢీకొన్న ఘటనలో తండ్రి కూతురు మృతి చెందడం హృదయ విధారకర ఘటన. రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపార సముదాయాలు వలన నిండు ప్రాణాలు పోయాయి. ప్రాణ నష్టం జరిగితే గాని అధికారులు స్పందించారు. స్థానిక మున్సిపల్ అధికారులు మంగళవారం ఉదయం రోడ్డుకు ఇరువైపులా ఉన్న కూరగాయల దుకాణాల ..మిగతా 2లో



## సనాతన ధర్మ రక్షణకై జైన్ సమాజ్ సేవలు

# అభినందనీయం

## మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్



సికింద్రాబాద్ ఆగస్టు 26 (ప్రజా జ్యోతి): భారతదేశ సనాతన ధర్మపరిరక్షణకై జైన్ సమాజం చేస్తున్న సేవలు అభినందనీయం అని మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు.కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని రాజరాజేశ్వర గార్డెన్ లో తేరాపంత్ జైన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నవరాత్రి ఉపవాస దీక్షా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సనాతనన ధర్మాన్ని కాపాడడానికి చేపట్టిన ఈ ఉపవాస దీక్షలో పాల్గొన్న ప్రతిఒక్కరు అభినందనీయలేనని అన్నారు.ఉపవాస దీక్షలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సాధ్వి డాక్టర్ గవేషన శ్రీజీ శాంతి సందేశం వినిపించారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద,నిర్వాహకులు సుశీల్ సంచేటి,హేమంత్ సంచేటి,ముకేష్ చోరీదా,లక్ష్మీపత బైద్,బాబులాల్ బైద్,బాబులాల్ బెంగని,పవన్ నహత తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యాలయాలుగా

# సరస్వతి శిశు మందిరాలు

## విద్యా భారతి విజ్ఞాన కేంద్ర పారశాలను సందర్శించిన

## చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి

## అందెల శ్రీరాములు యాదవ్

2



## పర్యావరణ పరిరక్షణకు

# మట్టి వినాయకులను వినియోగించాలి



## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి

కలెక్టరేట్,మహేశ్వరం,ఆగస్టు 26, (ప్రజా జ్యోతి) మట్టిని దేవునిగా చేద్దాం, భక్తిని పూజగా అర్పిద్దామని, పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను వినియోగించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ. సి.నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల భవనములోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ..మిగతా 2లో

## అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన

# ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి, ఆగస్ట్ 26 (ప్రజా జ్యోతి) : నిరుపేదలకు ఉపయోగపడే విధంగా మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ను నిర్మించమని, ఇప్పుడు అది నిరుపయోగంగా ఎందుకు ఉంటుందని అధికారుల పై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కెపిహెచ్బి డివిజన్లోని నాలుగో ఫేస్ లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఫంక్షన్ హాల్ పరిస్థితి చూసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులపై ..మిగతా 2లో

## అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**మొదటి పేజీ తరువాయి...**

తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ఉపయోగపడుతుందన్న ఉద్దేశంతో ఈ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మించామని ఎంతోమంది నిరుపేదలు ఆనాడు దీనిని పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు ఉపయోగించుకున్నారని, కానీ నేడు కనీస మెయింటినెన్స్ కూడా చేయకుండా వదిలేయడం వల్ల అసాంఘిక కార్యక్రమాలకు, జంతువులు వ్యర్ధాలతో, అద్దాలు పగిలిపోయి అస్తవ్యస్తంగా తయారవడంతో ఎందుకు ఈ పరిస్థితి తీసుకొచ్చారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన మెయింటినెన్స్ చేసి నిరుపేదలకు ఉపయోగపడే విధంగా చూడాలని సూచించారు. తిరిగి మరమ్మత్తులు చేసి అత్యంత సుందరంగా తీర్చిదిద్ది నిరుపేదలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దకపోతే తగిన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో. కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఈ ఈ రమేష్, డి ఈ శంకర్, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను వినియోగించాలి



**మొదటి పేజీ తరువాయి...**

పర్యావరణాన్ని పరిరక్షించడానికి మట్టి గణపతులనే పూజిద్దాం అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ని నిర్మూలించే దిశగా మట్టిచే చేయబడ్డ గణనాథులను ఏర్పాటు చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ వినాయక చవితికి జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజకు వినియోగించుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లాలోని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మట్టితో తయారు చేసిన వినాయకులను వాడాలని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను సమన్వయంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని అన్నారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వలన పర్యావరణం కలుషితం అవుతున్నదని, కాలుష్య నివారణకు, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మట్టి వినాయకులను వినియోగించాలని అన్నారు. మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈ వెంకట నర్సయ్య, ఏ ఇ ఎస్. ఆర్. మహేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల మున్సిపాలిటీలో డబ్బాల తొలగింపు

**మొదటి పేజీ తరువాయి...**

సముదాయాలను, పండ్ల బండ్లను, పూల బండ్లను, రోడ్డు ప్రక్కన ఉన్న వ్యాపార సముదాయాలను, వివిధ పార్టీల జెండా దిమ్మెలను పోలీసుల సహకారంతో మున్సిపల్ అధికారులు తొలగించారు. విలేజ్ రోడ్డు చౌరస్తా నుంచి శంకర్పల్లి చౌరస్తా వరకు ఇరువైపుల వ్యాపార సముదాయాలను తీసివేశారు.




**వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాం**

రోడ్డు పక్కనే డబ్బాలలో వ్యాపారాలు చేస్తూ తమ జీవనాన్ని కొనసాగిస్తున్నామని ఇలా అకస్మాత్తుగా డబ్బాలను తీసివేయడంతో మేము ఏం చేయాలని మాకు ప్రత్యామ్నాయ మార్గం చూపాలని అధికారులను కోరారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న విగ్రహాలను కూడా తొలగించాలని దుకాణాలను మాత్రమే తొలగించడం ఇంతవరకు కరెక్టు అని వారు ప్రశ్నించారు. పోలీస్ జూలు నశించాలి అంటూ నాకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు.

**మున్సిపల్ కమిషనర్ దశలవారీగా చర్యలు తీసుకుంటాం**

ఒకే రోజు అన్ని పనులు కావని దశల వారిగా సమస్యలను పరిష్కరిస్తామని కమిషనర్ తెలిపారు. దుకాణాల సముదాయాల యజమానులకు దుకాణాలను తొలగించాలని సూచించామని తెలిపారు. రోడ్డును ఆనుకొని దుకాణాల సముదాయాలు మరోసారి నిర్మిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

**ప్రమాదాలు జరుగుతున్న ట్రాఫిక్ పోలీసులు ఎక్కడ?**

ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు చాలాన్లు విధించడమే విధిగా పెట్టుకున్నారు. ఉదయాన్నే రోడ్లపై వచ్చిన వాహనాలను ఆపి చాలా వెయ్యడం వసూలు చేయడమే పనిగా పెట్టుకున్నారు. ట్రాఫిక్ సమస్యలను ఇబ్బందులను తొలగించడం లేదని సోషల్ మీడియా వేదికగా ట్రాఫిక్ పోలీసులపై స్థానికులు కామెంట్ చేస్తున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత ట్రాఫిక్ పోలీసులు వచ్చి తమ డ్యూటీ నిర్వహిస్తున్నారని మండిపడ్డారు.





## విలువలతో కూడిన విద్యాలయాలుగా సరస్వతి శిశు మందిరాలు

**విద్యా భారతి విజ్ఞాన కేంద్ర పాఠశాలను సందర్శించిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**అందెల శ్రీరాములు యాదవ్**



**మహేశ్వరం, ఆగస్టు 26,(ప్రజా జ్యోతి):** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ లోని విద్యా భారతి విజ్ఞాన కేంద్ర సరస్వతి శిశు మందిర్ విద్యాపీఠాన్ని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భావిభారత పౌరులకు విద్యతో పాటు సమగ్రవికాసాన్ని బోధించే పాఠశాలలు శ్రీ సరస్వతీ శిశుమందిరాలు అని కేవలం చదువుకే పరిమితం కాకుండా ఒక వ్యక్తిగా సమాజంలో మనుగడ సాధించేందుకు అవసరమైన జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని బోధిస్తున్నాయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు వీర కర్ణ రెడ్డి, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, బిజెపి నాయకులు ఏనుగు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రాంరెడ్డి, భాస్కర్ రెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, కుండే వెంకటేష్, తోట అరేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 19 వేల 764 మెట్రిక్ టన్నుల యూరియా అందించాం

**1080 మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉంది**

**1000 లీటర్ల నానో యూరియా అందుబాటులో ఉంది**

**రైతులకు అవగాహన కల్పించండి ఆందోళన చెందకుండా భరోసా ఇవ్వండి**

**అధికారులకు సూచించిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 26(ప్రజా జ్యోతి):** యూరియా లభ్యతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదనే భరోసా ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలో యూరియా లభ్యత, సరిహద్దుల్లో చెక్ పోస్ట్ ల ఏర్పాటు తదితర అంశాలపై వ్యవసాయ అధికారులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో రైతులకు యూరియా లభ్యతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అందుబాటులో ఉంచే విధంగా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. గత సంవత్సరం జిల్లాలో 19764 మెట్రిక్ టన్నుల యూరియాను అందించడం జరిగిందని, ఈ సంవత్సరం కూడా ఇప్పటివరకు 19534 మెట్రిక్ టన్నుల యురియా సరఫరా చేయడం జరిగిందన్నారు. వారం రోజుల్లోగా జిల్లాకు అదనంగా 1080 మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉందని ఆయన తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు యూరియా విక్రయ కేంద్రాల వద్ద ఉంటూ క్షుణ్ణంగా పరిశీలిస్తూ రైతులకు యూరియా అందే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా నుండి యూరియా అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించకుండా ఉండేందుకు సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టులను నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి యూరియా ఇతర ప్రాంతాలకు తరలకుండ అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. నానో యూరియాను నేరుగా మొక్కలు, ఆకులపై పిచికారి చేయవచ్చు అనే విషయాన్ని రైతులకు తెలియజేస్తూ వారిని ప్రోత్సహించాలని ఆయన అధికారులకు సూచించారు. ఇప్పటికీ జిల్లాలో 1000 లీటర్ల నానో యూరియా అందుబాటులో ఉందని ఆయన తెలిపారు. నానో యూరియాను ఉపయోగించడం ద్వారా రైతులు సాంప్రదాయ యూరియా ఏరువులపై ఆధారపడటాన్ని తగ్గించవచ్చని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం, ఏడిఏ సందీప్ కుమార్, ఏడిలు ప్రసన్న లక్ష్మి, శంకర్ నాయక్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ ప్రశాంతంగా జరుపుకోవాలని

**పీస్ కమిటీ సమావేశంలో పాల్గొన్న తాండూర్ రూరల్ సీఐ నగేష్**



**బషీరాబాద్ ఆగస్టు 26 ప్రజా జ్యోతి** వినాయక చవితి వేడుకలు మిలాద్ ఉన్ నబీ పండగలు కులమతాలు బేధాలు లేకుండా ప్రతి ఒక్కరు సహకరించుకోవాలని తాండూర్ గ్రామీణ సీఐ నగేష్ తెలిపారు. బషీరాబాద్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం రోజు బషీరాబాద్ ఎస్ఐ నుమన్ అలీ ఆధ్వర్యంలో పలువురురాజకీయ నాయకులు, మండపాల నిర్వాహకులు, సంఘాల నాయకులు, యువకులు, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐ నగేష్ శాంతి సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంలో తాండూర్ రూరల్ సీఐ నగేష్ మాట్లాడుతూ బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాలలో మండపాల నిర్వహకులు తప్పకుండా ప్రభుత్వము రూపొందించిన లింకులో వివరాలన్నీ తప్పకుండా నమోదు చేయాలి. డీజేలు వాడకుండా చిన్న సౌండ్ తో భక్తి శ్రద్ధలతో భజనలు చేసుకోవాలి,

మండపాల దగ్గర ట్రాఫిక్కుకు ఆటంకం లేకుండా పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసుకోవాలి, విగ్రహ నిమజ్జనం చేసే రోజు పోలీసువారికి సమాచారం ఇవ్వాలి గ్రామపంచాయతీ మరియు పోలీసు వారు అధికారిక నిమజ్జన స్థలాలను మాత్రమే వినియోగించుకోవాలని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ అజయ్, వెంకటేష్ మహారాజ్ ఎస్ఐ, రవీందర్ సింగ్, రజాక్,రాజు కులకర్ణ, పోలీస్ సిబ్బంది లోక్య నాయక్, నర్సింలు, నాగేంద్రయ్య, నర్సమ్మ,పలువురు రాజకీయ నాయకులు,వివిధ గ్రామాలనుంచి వచ్చిన యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# తామర పువ్వుల కొరకు చెరువులో దిగిన వ్యక్తి మృతి

**పరిగి, ఆగష్టు 26 (ప్రజాజ్యోతి) :** వినాయక చవితి పండుగ సందర్భంగా తామర పువ్వులు కోసి వాటిని హైదరాబాద్ మార్కెట్లో అమ్ముకుందామని తామర పువ్వుల కొరకు చెరువులో దిగిన ఒ వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం పరిగి మండలం మిట్ట కోడూరు గ్రామంలో జరిగింది. పరిగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దోమ మండలం ఉధన్రావు పల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు బాలయ్య (55) పిచ్చకుంట్ల కృష్ణయ్య (49) వినాయక చవితి పండుగ సందర్భంగా తామర పువ్వులు కోసి వాటిని హైదరాబాద్ తీసుకెల్లి మార్కెట్లో అమ్ముకుందామని తామర పువ్వుల కొరకు ఇద్దరు కలిసి ఉదయం అందాజ 11 గంటల సమయంలో మిట్ట కోడూర్ గ్రామంలోని చెరువు దగ్గరకు వెళ్లి తామర పువ్వులు కోయుట కోసం



ఇద్దరు వ్యక్తులు చెరువులో దిగారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు చెరువులో గల తామర తీగలు మాదిగ బాలయ్య కాళ్లకు చుట్టుకోవడంతో బాలయ్య నీటిలో మునిగి ఊపిరి ఆడక చనిపోయాడని అక్కడే చెరువులో ఉండి గమనించిన కృష్ణయ్య తన సెల్ ఫోన్ ద్వారా బాలయ్య కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు.

దీనితో బాలయ్య భార్య భాగమ్మ కొడుకులు మిట్ట కోడూరు చెరువు దగ్గరకు చేరుకొని గ్రామస్తుల సహాయముతో బాలయ్య ఆచూకీ గురించి చెరువులో వెతకగా మధ్యాహ్నం అందాల 12:30 గంటల సమయంలో బాలయ్య మృతదేహం చెరువులో దొరికిందని, ఇట్టి సంఘటన ప్రమాదవశాత్తు జరిగిందని ఫిర్యాదురాలు బాగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పరిగి ఎస్.హెచ్.ఓ తెలిపారు.

# నాగసముందర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పాండురంగ రెడ్డి,



**ధారూర్ ఆగస్ట్ 26(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నాగసముందర్ ప్రాథమిక పాఠశాలలో యల్.ఎఫ్.యల్ ప్రధానోపాధ్యాయులుగా పాండురంగ రెడ్డి నియమితులైనారు .వారికి ప్రస్తుత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న మొరంగపల్లి అశోక్ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అరుణ, సరిత,అరుణ,రాజేష్ పుష్ప గుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. తదనంతరం శాలువతో వారిని సన్మానించి ప్రధానోపాధ్యాయులు కుర్చిపై కూర్చోపెట్టినారు.

# ఘనంగా వినాయక చవితి వేడుకలు,



**ధారూర్ ఆగస్ట్ 26(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నాగసముందర్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా వినాయక చవితి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు తమ సృజనాత్మక ప్రతిభ పాటవాలతో మట్టి వినాయక విగ్రహాలను తయ్యారు చేసుకొని పాఠశాల ప్రాంగణంలో వినాయకులను పూజ కార్యక్రమం చేసి తదనంతరం గనపతి బప్పా మోరియా - ఆదా లడ్డు చోరియా అంటూ ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండురంగ రెడ్డి,ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మొరంగపల్లి అశోక్ ఉపాధ్యాయులు అరుణ, సరిత,అరుణ రాజేష్ కుమార్ పాల్గొన్నారు.

# వర్షం దాటికి దెబ్బతిన్న రోడ్డు

**పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి**



**పరిగి, ఆగష్టు 26 (ప్రజాజ్యోతి) :** దోమ మండల పరిధిలోని రాకొండతాండలో వర్షం దాటికి రోడ్డు ప్రక్కన ప్రమాదకరంగా గొయ్యి ఏర్పడింది దీంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తండావాసులు అన్నారు. రాకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తండావాసులు కలిసి రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి వర్షానికి దెబ్బతిన్న రోడ్డును బాగు చేపిస్తానని లేకుంటే నా సొంత ఖర్చులతో రోడ్డు బాగు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, చాపల వెంకటయ్య, లక్ష్మయ్య, మాజీ ఉపసర్పంచ్ కొత్త జంగయ్య, బాబ్యానాయక్, నారాయణ, చాపల శ్రీనివాస్, వెంకట్ రామ్ రెడ్డి, మజ్జిగ రాజు, కొత్త అంజయ్య, రామచంద్రయ్య, గోవింద్ నాయక్,పాండు నాయక్, రెడ్డినాయక్, గుగ్గిల నరసింహులు, గ్రామస్తులు తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పంపిణీ చేసిన నర్సింగ్ యాదవ్



**కూకట్ పల్లి, ఆగస్ట్ 26 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి మహంకాళి నగర్ లో పర్యావరణ పరిరక్షణ ను దృష్టిలో ఉంచుకుని బిజెపి రాష్ట్ర నాయకులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్ ప్రోత్సాహంతో బీజేపీ సీనియర్ నాయకుడు కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి నర్సింగ్ యాదవ్ మంగళవారం మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు యాదవ్, విష్ణు, నరసింహారెడ్డి, రఘు, జ్యోతి, స్థానిక వాసులు పాల్గొన్నారు.

## బాలానగర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**అక్కడికక్కడే ఓ వ్యక్తి మృతి, ఒకరికి తీవ్ర గాయాలు**



**బాలానగర్, ఆగస్ట్ 26 (ప్రజా జ్యోతి) :** అతివేగంగా వచ్చిన లారీ ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొనడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలానగర్ సీఐ నరసింహరాజు తెలిపిన వివరాల ప్రకారం పార్సి, మధు గోపాల్(26) అనే ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై మూసాపేట్ వై జంక్షన్ నుండి సోమవారం రాత్రి 12 గంటల సమయంలో బాలానగర్ ఎక్స్ రోడ్ దారిలో వెళు తుండగా యూపీ67ఏటి1708 లారీ అతివేగంగా స్కూటీపై దూసుకెల్లగా మధు గోపాల్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. పార్సి అనే వ్యక్తి తీవ్ర గాయాల పాలయ్యారు. లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయాల పాలైన పార్సి ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా, మృతి చెందిన మధు గోపాల్ ను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఢీకొన్న లారీని పోలీస్ స్టేషన్కు తరలించి, పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# బహిరంగ ప్రదేశంలో చెత్త వేస్తే జరిమానా తప్పదు

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**3వ డివిజన్ శాంతినగర్ ఫేస్-4 లో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర**



**రాజేంద్రనగర్, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి)**

బహిరంగ ప్రదేశంలో చెత్త వేస్తే జరిమానా తప్పదని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 3వ డివిజన్ శాంతినగర్ ఫేస్- 4 లో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అవసరమైన సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడైనా నాణ్యత లోపాలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తప్పమన్నారు.

ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. వెంకట్.**



**మోమిన్ పేట్ ఆగస్టు 26 ప్రజా జ్యోతి** గణేష్ ఉత్సవాల సందర్భంగా పోలీసు వారి నియమ నిబంధనలను పాటించాలని మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. వెంకట్ తెలిపారు. మంగళవారం మోమిన్ పేట మండల కేంద్ర సమీపంలో ఉన్న రాయల్ ఫంక్షన్ హాల్ లో ఎస్సై అరవింద్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో, గణేష్ ఉత్సవ కమిటీల నాయకులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను కులమతాలకతీతంగా పార్టీలకతీతంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని, శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలన్నారు. నిమజ్జనం వరకు నిర్వాహకులు రాత్రి వేళలో మండపాల వద్ద ఉండలన్నారు. లడ్డూల పంపిణీలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భారీ సౌండ్లకు డీజేలకు సుమతి లేదని తెలిపారు పోలీస్ నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. గణేష్ మండపాల కోసం తప్పనిసరిగా పోలీసులకు సమాచారం ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సరిత,హౌసెక్రటరీ స్వప్న, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి ఎంఐఎం పార్టీల నాయకులు, ఆయా గ్రామాల గణేష్ ఉత్సవ కమిటీల నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## వినాయక చవితి సందర్భంగా పీస్ కమిటీ సమావేశం



**పరిగి, ఆగష్టు 26 (ప్రజాజ్యోతి) :** వినాయక చవితి పండుగ సందర్భంగా పరిగి పట్టణ కేంద్రంలోని లక్ష్మీ శ్రీనివాస బాంక్వేట్ హాల్లో మంగళవారం జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆదేశంతో డియస్పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డియస్పి శ్రీనివాస్ మాట్లాడుతూ పీస్ కమిటీ లో కంటెంట్ ను వివరించారు. ఫైర్ అలాగే విద్యుత్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని, ప్రతి మండపం దగ్గర సిసిటివి కెమేరాలు పెట్టుకోవాలని తెలిపారు. అదేవిధంగా గణేష్ రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా నమోదు చేయాలని, ప్రతి మండపం దగ్గర రాత్రి సమయాల్లో ఇద్దరిని తప్పనిసరిగా ఉంచాలని తెలిపారు. పోలీసు వారికి అలాగే అన్ని డిపార్ట్మెంట్స్ వారికి అందరూ సహకరించాలని, అన్ని మతాలను గౌరవించాలని, ఎవరికి ఇబ్బంది కలిగించకూడదని సూచించారు.

అదేవిధంగా డీజే లకు అనుమతులు లేవని వెల్లడించారు. నిమర్జనం రోజు నిమర్జనం ను త్వరగా పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ పీస్ కమిటీ సమావేశంలో ఎంపిడిఓ, మున్సిపల్ కమిషనర్,తహసీల్దార్, ఎస్ఐ , ఎంపిఓ, డి టి, ఏఈ ఎలక్ట్రిసిటి, ఫైర్ ఆఫీసర్, తోపాటు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, పట్టణ పెద్దలు, రాజకీయ నాయకులు, మైనారిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కరుణ ప్రేమ సేవా గుణాలకు నిలువుటద్దం మదర్ తెరిసా

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**సికింద్రాబాద్ ఆగస్టు 26 (ప్రజా జ్యోతి)** కరుణ,ప్రేమ,సేవా మానవత్వపు సహజ గుణాలకు నిలువుటద్దం మదర్ తెరిసా అని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు.ఆమె జయంతి సందర్భంగా సికింద్రాబాద్ మోండా డివిజన్ లోని మదర్ థెరీసా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆమే సేవలను కొనియాడారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు మానవాళి రక్షణకు ప్రేమానురాగాలు మాత్రమే



ఎల్లప్పుడు అవసరమని తన జీవితం ద్వారా తెలియజెప్పిన మహోన్నత మానవతావాది,నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మదర్ థెరెసా అని అన్నారు.అనంతరం హైదరాబాద్ నగరంలో ప్లాస్టిక్,కాలుష్య రహిత సమాజం కోసం కృషి చేస్తున్న ఎఎస్ఈజడ్ డబ్ల్యూఎఓ స్వచ్ఛంద సంస్థ దక్షిణ కొరియా ప్రతినిధులు ఎమ్మెల్యేను పికెట్ లోని క్యాంపు కార్యాలయంలో కలసి ఆయన సహకారం కావాలని కోరారు.వారు చేస్తున్న సమాజ సేవకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నగేష్ యాదవ్,బద్రీనాథ్ యాదవ్,

సంతోష్ యాదవ్,దేవాలయ కమిటీ చైర్మన్ లు అరవింద్ యాదవ్,గౌరీ శంకర్,నాయకులు నందికంటి రవి,వెంకట్ రాజు,శ్రీనాథ్,శేఖర్ ముదిరాజ్,ధనలక్ష్మి,వరలక్ష్మి,బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మి నారాయణ చెరువును పరిశీలించిన డి సి పి



**ఘట్కేసర్, ఆగస్ట్ 26 (ప్రజా జ్యోతి )** ఘట్ కేసర్ మున్సిపల్ పరిధిలో ని ఎదులాబాద్ లక్ష్మి నారాయణ చెరువు ను అదనపు డి సి పి వెంకట రమణ, ఏ సి పి, చక్రపాణి,సి ఐ, బాల స్వామి, ఘట్ కేసర్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,పోచారం మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్, రాజేష్ లు సందర్శించి పరిశీలించారు, ఈ సందర్బంగా జంగయ్య యాదవ్ మాట్లాడుతూ గణపతి నవరాత్రి సందర్బంగా ఎదులాపూర్ లో ఉన్న చెరువు ను పరిశీలించి నిమజ్జనం కోసం అన్ని ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, వాహనాలకు, రోడ్డు మరియు విద్యుత్ దీపాలు, క్రెన్ లు సి సి కెమెరాల తో పాటు అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు, నాయకులు కందుల కుమార్, కీసర ఆలయ డైరెక్టర్ అమర్, రాజేందర్, పోలీస్ అధికారులు, ట్రపిక్, మున్సిపాల్, ఇరిగేషన్, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు,

# మట్టి వినాయకులనే పూజిద్దాం ..

## పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం

## ఉప్పర్ పల్లి అనిల్ కుమార్



**శామీర్ పేట్, ఆగస్టు 26,(ప్రజాజ్యోతి)** పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలు శ్రేయస్కారమని ఉప్పర్ పల్లి ఎమ్. అనిల్ కుమార్ పేర్కొన్నారు.మేడ్చల్ జిల్లా తూంకుంట మున్సిపాలిటీ ఉప్పర్ పల్లి కి చెందిన ఎం.అనిల్ కుమార్ ప్రతి ఏటా వినాయక చవితికి స్వయంగా మట్టి విగ్రహాన్ని తయారు చేసి మండపం ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు. ఎలాంటి రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఉపయోగించకుండా పూర్తిగా సహజ మట్టి, సహజ వర్ణాలతోనే విగ్రహాన్ని అందంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ విధానం వల్ల పర్యావరణానికి హాని కలగకుండా నీటి వనరులు కూడా రక్షించబడుతున్నాయని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ సత్సంకల్పాన్ని కొనసాగిస్తూ, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారని, ఆయన గ్రామ యువతకు స్ఫూర్తిదాయకుడిగా నిలుస్తున్నారనీ గ్రామస్తులు తెలిపారు. ఇలాంటి మంచి ఆలోచనతో పండుగ జరుపుతున్న అనిల్ కుమార్ మాకు గర్వకారణమని తోటి స్నేహితులు, గ్రామస్థులు అంటున్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాద్యతగా గుర్తించి పండుగలను సంప్రదాయ బద్దంగా జరుపుకోవాలని అనిల్ కోరారు.

# రైతులకు యూరియాను సకాలంలో అందించాలి



## సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి

**చేవెళ్ల ఆగస్టు 26(ప్రజా జ్యోతి):** రైతులకు సకాలంలో యూరియాను అందించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కోరుతూ అన్ని మండల కేంద్రాలు జిల్లా కేంద్రాలు డివిజన్ కేంద్రాల్లో ధర్నాలు చేయాలని రైతు సంఘం ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం చేవెళ్లలోని ఆర్డిఓ డివిజన్ కార్యాలయం దగ్గర రంగారెడ్డి జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం నియోజకవర్గ బాధ్యుడు ఎం సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం ప్రభు లింగం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని రైతులకు యూరియా సకాలంలో అందించాలని కోరారు. యూరియా సకాలంలో అందక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. నకిలీ ఎరువులను నకిలీ మందులను తక్షణమే అరికట్టాలని రైతు సంక్షేమం కోసం సబ్సిడీలు ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వాలు రైతులకు కొన్ని సబ్సిడీలు ఇచ్చి ఇప్పుడున్న ప్రభుత్వాలు రైతులకు సబ్సిడీ తీసేయడం భావ్యం కాదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎం సత్తిరెడ్డి, పాపయ్య, మహిళా రైతులు, వెంకటమ్మ, గంగోత్రి దేవి, లలిత తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారస్తులను ప్రభుత్వం ఆదుకోవాలి

## సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి



**చేవెళ్ల ఆగస్టు 26(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో చిరు వ్యాపారుల డబ్బాలను ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని తొలగించినందున పనికి ప్రత్యామ్నాయమైన స్థలాన్ని కేటాయించాలని వారిని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి, కార్యవర్గ సభ్యుడు ప్రభు లింగం ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చిరు వ్యాపారస్తులకు డబ్బాలే ప్రత్యామ్నాయమని అన్నారు. చిన్నచిన్న వ్యాపారాలు రోజువారీగా చేసుకొని జీవనం సాగిస్తున్నారని ప్రభుత్వం ఆలోచించి తక్షణమే వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ గౌడ్ పాపయ్య

## నారాయణ పాఠశాలలో వినాయక చవితి సంబరాలు...



సికింద్రాబాద్ ఆగస్టు 26 (ప్రజా జ్యోతి) సంస్కృతీ,సాంప్రదాయాలను పెంపొందించే దిశగా బోయిన్ పల్లి నారాయణ పాఠశాలలో వినాయకచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు,ఉపాధ్యాయులు,సాంప్రదాయ దుస్తులు ధరించి వినాయక చవితిని నిర్వహించారు. విద్యార్థులకు మన సంస్కృతి,పండుగలకు సంబంధించిన చరిత్ర, ఆచారాలు విలువల గురించి ప్రిన్సిపల్ తెలియజేసారు.పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతు ఈ పండుగను భాద్రపద మాసం,శుక్లపక్ష చతుర్థి తిథి రోజున వస్తుందని ,పిల్లలకు చాలా ప్రీతికరమైన పండుగని అన్నారు.అనంతరం విద్యార్థులు ఉపన్యాసాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ వేడుకల్లో డిజిఎం గోపాల్ రెడ్డి,ఎజిఎం పురుషోత్తం రెడ్డి,ఇ చాంప్స్ కో ఆర్డినేటర్ దీప్తి,వైస్ ప్రిన్సిపల్ బబిత,అడ్మినిస్ట్రేషన్ గంగాధర్,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శివమ్ కాంట్రాక్టింగ్ ఇంక్‌లో సెల్‌విన్ ట్రేడర్స్ లిమిటెడ్ పెట్టుబడి

SELLWIN TRADERS LIMITED

హైదరాబాద్, ఆగస్ట్ 26 (ప్రజా జ్యోతి) : సెల్విన్ ట్రేడర్స్ లిమిటెడ్ వ్యూహాత్మక ఈక్విటీ-లింక్డ్ భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయడానికి యూఎస్ ఇన్కార్పొరేటెడ్ కార్పొరేషన్ అయిన శివమ్ కాంట్రాక్టింగ్ ఇంక్(ఎస్.సీ.ఐ)తో ఒక అవగాహన ఒప్పందం(ఎంఓయూ)పై సంతకం చేసిందని సెల్విన్ ట్రేడర్స్ లిమిటెడ్ డైరెక్టర్ మోనిల్ వోరా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ ఎంఓయూ కింద, ఎస్.టీ.ఎల్ యునైటెడ్ స్టేట్స్ అంతటా ఎస్.సీ.ఐ యొక్క కొనసాగుతున్న, భవిష్యత్ ప్రాజెక్టులలో పాల్గొనడానికి 6 మిలియన్లు(సుమారు రూ. 52 కోట్లు) యూఎస్ డాలర్లు పెట్టుబడి పెట్టడానికి సూత్రప్రాయంగా అంగీకరించిందని తెలిపారు.

### థెరిసా జయంతి ఉత్సవం సందర్భంగా

# సేవారత్న అవార్డుల ప్రదానం



మదర్ థెరీసా సేవారత్న పురస్కారాల ప్రదానం

శేరిలింగంపల్లి,ఆగస్టు 26 (ప్రజాజ్యోతి): తమతమ రంగాల్లో అంకితభావంతో పనిచేసేవారికి ఎప్పుడూ సముచిత గుర్తింపు లభిస్తుందనీ, అటువంటి వారికి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సేవారత్న పురస్కారాల అందించడం ఎంతో ప్రోత్సాహకరమని ముఖ్య అతిథిగా విచ్చేసిన హెచ్ సియు తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మంగళ వారం మధ్యాహ్నం మాదాపూర్ డివిజన్ పరిధిలో గల స్వాతి హైస్కూల్ లో కన్వీనర్ తాడిబోయిన యాదవ్ అధ్యక్షతన నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మదర్ థెరిసా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మదర్ థెరీసా చిత్రపటానికి పూలమాలలు వేసి, క్రొవ్వొత్తులు వెలిగించి అంజలి ఘటించారు. సమాజంలో మానవసేవే మాధవసేవగా భావించి వివిధ రంగాలలో విశేషమైన సేవలందించిన అయిదు గురు సేవా మూర్తులకు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, గౌరవ అతిథిగా హాజరైన రాగం మల్లికార్జున యాదవులు సేవారత్న అవార్డులను (దుశ్శాలువ, జ్ఞాపిక, పగిడి, తాంబూలం) ప్రదానం చేశారు .ఎన్.సుజాత, ఎన్. శ్రీకాంత్,రాంమోహన్ (సత్యసాయి సేవా దళ్ సభ్యులు), డాక్టర్ రఘు అరికపూడి (సామాజికవేత్త), శ్రీ పాటూరి వెంకటేశ్వర్లు (వ్యక్తిత్వ వికాస నిపుణులు, సామాజిక వేత్త) ఈ పురస్కారాల్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి దార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ " ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పడిన నాటి నుండీ చేస్తున్న అనేక సేవా కార్యక్రమాల్ని చేస్తుంది. దీనిలో భాగంగా వివిధ రంగాల్లో అంకితభావంతో పనిచేసేవారిని గుర్తించా, నుకోవడం మంచి నిర్ణయం. ఇటువంటి పురస్కారాల వల్ల నిజంగా పని చేసేవారికి ఎంతో ఆత్మతృప్తి లభిస్తుంద'ని ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు ప్రశంసించారు. పేదల్లో మళ్ళీ అత్యంత పేద వాళ్ళకు, కుష్టు రోగులకు, ఎయిడ్స్ బాధితు లకు వ్యాధిగ్రస్తులకు ప్రేమతో సేవ చేశారు మ. సుమారు 45 సంవత్సరాలు పాటు భారతదేశంతో సహా ప్రపంచంలో అనేక దేశాలలో ఉన్న వేలాదిమంది పేదవాళ్లకు, వయోవృద్ధులకు మదర్ థెరీసా తన సేవలను విస్తరించారు. ఆమె అల్బేనియాలో పుట్టి, అనేక దేశాలలో జీవించి నప్పటికీ ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఆమెకు గౌరవనీయమైన పౌరసత్వాన్ని ప్రకటించాయి. అంత గొప్ప సేవకురాలు పేరుతో ఈ పురస్కారాలు ఇవ్వడంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కి ఉన్న గొప్ప ఆశయం తెలుస్తుంది అని ఆయన అన్నారు.

తమకు తగిన గుర్తింపు లభించడం పట్ల పురస్కార గ్రహీతలు తమ ఆనందాన్ని వ్యక్తం చేసి, ఈ ప్రోత్సాహంతో మరింత మందికి స్ఫూర్తినిచ్చేలా పనిచేస్తామని,

తమ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాగం మల్లికార్జున యాదవ్, స్వాతి హైస్కూల్ కరస్పాండెంట్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విఫణి కుమార్ ఎం.బసవ లింగం,

సత్యసాయి సేవా సమితి, సభ్యులు డా.రామన్న,బి.వి.కే.రావు, సుబ్బారావు, మూర్తిగారు ,జి.వి.రావు,

విష్ణు ప్రసాద్,శివరాం కృష్ణ,పాలం శీను,విద్యార్థులు తదితరులు. పాల్గొన్నారు.

## జాతీయ ఫిస్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు తెలంగాణ జట్లు



సికింద్రాబాద్ ఆగస్టు 26 (ప్రజా జ్యోతి)12వ సీనియర్ జాతీయ ఫిస్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఈనెల 28నుండి 30వరకు చెన్నైలోని దిండిగల్‌లో జరగనున్నాయని ఈ పోటీలలో సీనియర్ బాల, బాలికల తెలంగాణ రాష్ట్ర జట్లు పాల్గొంటు న్నాయని తెలంగాణ ఫిస్ట్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ జంపన ప్రతాప్ తెలిపారు.మంగళవారం న్యూ బోయినపల్లి కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్ లో కంటోన్మెంట్ బోర్డు సభ్యులు బాల,బాలికల తెలంగాణ జట్ల క్రీడాకారులకు టీ షర్టులు,టీం కిట్‌లను అందజేసిన అనంతరం జట్లు చెన్నైకి బయలుదేరి వెళ్ళాయి.ఈ సందర్భంగా అసోసియేషన్ చైర్మన్ మాట్లాడుతు జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్ర జట్టుకు రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు సాధించి పెట్టాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమం నిధులు కేటాయిస్తుందని,వాటిని సద్విని యోగం చేసుకొని జాతీయస్థాయిలోను రాణించి, అంతర్జాతీయ స్థాయిలో విజయకేతనం ఎగురవేయాలని కోరారు.క్రీడాకారులు క్రీడలతో పాటు చదువుల్లోను రాణిస్తు బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కార్యదర్శి కె వెంకట్,గౌరవ అధ్యక్షులు స్నేహ,జనరల్ సెక్రటరీ ప్రభుగౌడ్,వెయిట్‌కిట్గ్ కోచ్ జయరాజ్,సభ్యులు జగదీష్,సత్నార్యనా,

స్టాన్లీ,భరత్, మునే రాజ్, తోట సుధీర్ తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి



## రెండు గంటల పాటు బీజాపూర్ రహదారిపై ధర్నా

## రెండు మూడు కిలోమీటర్ల మేర స్తంభించిన ట్రాఫిక్ జామ్

## స్పీకర్ హామీతో ధర్నా విరమించిన బాధితులు

**చేవెళ్ల ఆగస్టు 26(ప్రజా జ్యోతి):** చేవెళ్లలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి కూతురు మృతి చెందిన హృదయ విధారకరమైన ఘటన స్థానికులను కలిచివేసింది. తన కూతురుని పాఠశాల నుంచి ఇంటికి తీసుకెళుతుండగా లారీ రూపంలో మృత్యువు వారిని కబలించింది. వికారాబాద్ జిల్లా కోటిపల్లి మండలం బీరేల్లి గ్రామానికి చెందిన తాండ్ర రవీందర్ (32) కూతురు కృప (13) చనిపోయిన విషయం తెలిసిందే. మంగళవారం మృతుడి భార్య కొడుకుతోపాటు కుటుంబ సభ్యులు గ్రామస్తులు చేవెళ్ల పోలీస్ స్టేషన్ ఎదుట బీజాపూర్ రహదారిపై మాకు న్యాయం చేయండి అని ధర్నా చేపట్టారు. మూడు గంటల పాటు అక్కడే బయట ఉంచడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. స్థానిక సీఐ భూపాల్ శ్రీధర్, షాబాద్ సీఐ కాంతా రెడ్డి కల్పించుకొని సర్ది చెప్పే ప్రయత్నం చేసిన బాధితులు వినలేదు. మృతుని భార్య మాట్లాడుతూ.. ఇంటికి పెద్ద దిక్కు సంపాదించే భర్తను ఆప్యాయంగా పెంచుకున్న తన కూతుర్ని కోల్పోయానని తనకు న్యాయం చేయాలని న్యాయం జరిగే వరకూ ఇక్కడ నుంచి కదిలేది లేదని తేల్చి చెప్పారు. లేకుంటే నాపై నుంచి కూడా లారీ ఎక్కించి నన్ను కూడా చంపాలని ఆవేదన వ్యక్తం చేశారు. కోటి రూపాయలు నష్టపరిహారం తాను కాంట్రాక్టు పద్ధతిలో ఏఎన్ఎం ఉద్యోగాన్ని చేస్తున్నానని దానిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. తర్వాత అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ బాధితురాలితో ఫోన్లో మాట్లాడారు.

ప్రభుత్వంతో మాట్లాడి కుటుంబాన్ని ఆదుకుంటానని హామీ ఇచ్చారు. కుటుంబానికి అండగా ఉంటానన్నారు. అయితే స్పష్టమైన హామీ ఇస్తేనే ఇక్కడి నుంచి లేస్తానని చెప్పడంతో సీఐ ఆమెకు హామీ పత్రాన్ని రాసిచ్చి ధర్నా విరమింప చేశారు.



# మట్టి గణపతులను పూజిద్దాం మహా గణపతిని పూజిద్దాం

## శ్రీ చాముండేశ్వరి పీఠాధిపతి శ్రీకృష్ణ చాముండేశ్వరి స్వామి

## మట్టి గణపతిని పంపిణీ చేసిన ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర



**హైదరాబాద్, ఆగస్ట్ 26 (ప్రజా జ్యోతి) :** గత నాలుగు దశాబ్దాలుగా పర్యావరణ పరిరక్షణ కోసం 'మట్టి గణపతులను పూజిద్దాం మహా గణపతిని పూజిద్దాం' అన్న నినాదంతో విద్యార్థిని విద్యార్థులకు, తల్లిదండ్రులకు శ్రీ చాముండేశ్వరి పీఠం ఆధ్వర్యంలో అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి శ్రీకృష్ణ చాముండేశ్వరి స్వామి తెలిపారు. ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర ఆధ్వర్యంలో నగరంలోని వివిధ పాఠశాలల్లో పర్యావరణ అవగాహన సదస్సులు, మట్టి గణపతి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వ హించారు. అంతర్జాతీయ పర్యావరణవేత్త సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ సంస్థ గ్లోబల్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాయుడు మాట్లాడుత ప్రపంచ పర్యావరణ సంస్థ పర్యావరణ పరిరక్షణ మహా ఉద్యమంలో ఎన్నో అద్భుతమైన విజయాలు సాధించిందని చెప్పారు. ఖైరతాబాద్ భారీ గణపతి విగ్రహం వద్ద 2017 నుండి 'మట్టి గణపతిలే ముద్దు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వద్దు' అన్న భారీ ర్యాలీని ఏర్పాటు చేసి ఖైరతాబాద్ ఉత్సవ సమితికి విజ్ఞప్తి చేయడం మూలంగా నేడు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కార్యక్రమాలు మహా గణపతి విగ్రహాన్ని కూడా మట్టితోనే ఏర్పాటు చేయడంపై ప్రపంచ పర్యావరణ సంస్థ కృషి అభినందనీ యమన్నారు. దేశ, రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఈ గణపతి ఉత్సవాలలో ప్రతి ఒక్కరు ఆనందంగా పండుగ జరుపుకుంటూ పర్యా వరణాన్ని పరిరక్షించా లన్నారు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల మూలంగా చెరువులు, నదులు, కుంటలు, సరస్సులు, సముద్రాలు పూర్తిగా కలుషితం అయి, జీవవైవిద్యం పూర్తిగా అంతరించిపోయే ప్రమాదం ఉందని సంస్థ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన భారతి హై స్కూల్ కరస్పాండెంట్ వై.అశోక్ కుమార్, రిజ్వాన్, ప్రమోద్ కుమార్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరంగం ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటుంది

## శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, ఆగస్ట్ 26 (ప్రజా జ్యోతి) :** సేవా కార్యక్రమాల్లో శ్రీరంగం ఫౌండేషన్ ప్రజల సహాయార్థం ఎల్లప్పుడూ ముందుంటుందని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్బి రోడ్ నెంబర్ 2, బాలాజీనగర్ డివిజన్ వివేకనగర్ లోని ప్రాథమిక పాఠశాలలు యొక్క ప్రధాన ఉపాధ్యాయులు మీనా కుమారి, సృజనల అభ్యర్థన మేరకు ఉపాధ్యాయులకు వేతనాన్ని ఇవ్వమని కోరగా శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం ని కోరగా వారు వెంటనే స్పందించి శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2025 - 2026 విద్యా సంవత్సరం మొత్తం ప్రతి నెల వేతనాన్ని ఇస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం జులై నెల వేతనాన్ని చెక్కుల రూపంలో ఉపాధ్యాయులకు వారి కార్యాలయంలో శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా.సత్యం శ్రీరంగం చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో అవగాహనను మరింత పెంచాలి

## మహేశ్వరం జోన్ డిసిపి సునీత రెడ్డి

## గ్రీన్ ఫార్మాసిటీ పిఎస్ ఆకస్మిక సందర్శన, తనిఖీలు

## పోలీసులు పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలి

## పెండింగ్ కేసులు వేగవంత దర్యాప్తుకు మార్గదర్శకాలు

## రికార్డులు, దర్యాప్తులో ఉన్న కేసుల వివరాల పరిశీలన



**యాచారం, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):** నేరాల నియంత్రణ ధ్యేయంగా శాంతి భద్రతల పరిరక్షణకై పోలీసులు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని మహేశ్వరం జోన్ డిసిపి సునీత రెడ్డి అన్నారు. హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పిఎస్ ను మంగళవారం డిసిపి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసి పోలీసుల పనితీరు, పిఎస్ లోనున్న రికార్డులు, దర్యాప్తులో ఉన్న కేసుల వివరాలను పరిశీలించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పనితీరును పోలీసులు మరింత మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల్ని పరిష్కరించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ప్రజల నమ్మకాన్ని పొందాలన్నారు. నేరాల నియంత్రణ, మహిళల పట్ల భద్రత, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి అవగాహన కార్యక్రమాలను పెంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ శుభ్రత, రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల వేగవంతమైన దర్యాప్తు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం వంటి అంశాలపై సిబ్బందికి విలువైన మార్గ దర్శకాలను సూచించారు. ఏసీపి కేవీపీ రాజు, సిఐ సత్యనారాయణ, పలువురు పోలీసులు ఉన్నారు.

## బాలాపూర్ గణేష్ ఉత్సవాలకు అందెలను ఆహ్వానించిన బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి



**మహేశ్వరం, ఆగస్టు 26,(ప్రజా జ్యోతి)** రేపటి నుండి ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి నిర్వహించనున్న ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా రావాలని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ గ్రామస్తులు నవారు శ్రీనివాస రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం లక్ష్మా రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, రావుల మల్లేష్, శంకర్ రెడ్డి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ.





**సికింద్రాబాద్ ఆగష్టు 26 (ప్రజా జ్యోతి)** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ఇందిరమ్మ నగర్ కు చెందిన బి విటల్ చారీ కి 24వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు ను బోయినపల్లి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్ మంగళవారం లబ్ధిదారునికి అందజేశారు.మాజీ మంత్రి, మెడ్చెల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి సహకారంతో త్వరితగతిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు అయిందని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా వినాయక చవితి పండుగ పురస్కరించుకొని మార్కండేయ దేవాలయం అర్జున్ నగర్,కట్టమైసమ్మ, కృష్ణా నగర్ 2వ వార్డు రసూల్పూరలో భక్తులకు మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు.పర్యావరణ పరిరక్షణకై భక్తులు మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని,భవిష్యత్ తరాలకు మంచి బంగారు భవిష్యత్తు గల పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహ ప్రతిమలను నిషేధించాలని కోరారు.వినాయకుడి ప్రతిష్ట,నిమజ్జన సమయాల్లో భక్తులు సంయమనం పాటిస్తు వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అజయ్ యాదవ్,దేవల్లపల్లి శ్రీనివాస్, నాగరాజు,శ్యాంరెడ్డి,నర్సింహ,కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులను పూజిద్దాం

# మహా గణపతిని పూజిద్దాం

### శ్రీ చాముండేశ్వరి పీఠాధిపతి శ్రీకృష్ణ చాముండేశ్వరి స్వామి

### మట్టి గణపతిని పంపిణీ చేసిన ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర



**హైదరాబాద్, ఆగస్ట్ 26 (ప్రజా జ్యోతి) :** గత నాలుగు దశాబ్దాలుగా పర్యావరణ పరిరక్షణ కోసం 'మట్టి గణపతులను పూజిద్దాం మహా గణపతిని పూజిద్దాం' అన్న నినాదంతో విద్యార్థిని విద్యార్థులకు, తల్లిదండ్రులకు శ్రీ చాముండేశ్వరి పీఠం ఆధ్వర్యంలో అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి శ్రీకృష్ణ చాముండేశ్వరి స్వామి తెలిపారు. ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర ఆధ్వర్యంలో నగరంలోని వివిధ పాఠశాలల్లో పర్యావరణ అవగాహన సదస్సులు, మట్టి గణపతి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వ హించారు. అంతర్జాతీయ పర్యావరణవేత్త సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ సంస్థ గ్లోబల్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాయుడు మాట్లాడుత ప్రపంచ పర్యావరణ సంస్థ పర్యావరణ పరిరక్షణ మహా ఉద్యమంలో ఎన్నో అద్భుతమైన విజయాలు సాధించిందని చెప్పారు. ఖైరతాబాద్ భారీ గణపతి విగ్రహం వద్ద 2017 నుండి 'మట్టి గణపతిలే ముద్దు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వద్దు' అన్న భారీ ర్యాలీని ఏర్పాటు చేసి ఖైరతాబాద్ ఉత్సవ సమితికి విజ్ఞప్తి చేయడం మూలంగా నేడు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కార్యక్రమాలు మహా గణపతి విగ్రహాన్ని కూడా మట్టితోనే ఏర్పాటు చేయడంపై ప్రపంచ పర్యావరణ సంస్థ కృషి



అభినందనీయమన్నారు. దేశ, రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఈ గణపతి ఉత్సవాలలో ప్రతి ఒక్కరు ఆనందంగా పండుగ జరుపుకుంటూ పర్యావరణాన్ని పరిరక్షించా లన్నారు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల మూలంగా చెరువులు, నదులు, కుంటలు, సరస్సులు, సముద్రాలు పూర్తిగా కలుషితం అయి, జీవవైవిధ్యం పూర్తిగా అంతరించిపోయే ప్రమాదం ఉందని సంస్థ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన భారతి హై స్కూల్ కరస్పాండె ంట్ వై.అశోక్ కుమార్, రిజ్వాన్, ప్రమోద్ కుమార్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పెట్టి పర్యావరణాన్ని కాపాడాలి

### శంషాబాద్ ఎయిర్పోర్ట్ సీఐ బాల్ రాజ్

### మహర్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంషాబాద్ లో మట్టి గణపతుల పంపిణీ

### పాల్గొన్న ఎయిర్పోర్ట్ సిఐ బాల్ రాజు, మహర్షి ఫౌండేషన్ చైర్మన్ కొనుమొల శ్రీనివాస్





**రాజేంద్రనగర్, ఆగష్టు 26 (ప్రజా జ్యోతి)** మట్టి గణపతులను పెట్టి పర్యావరణాన్ని కాపాడాలని శంషాబాద్ ఎయిర్పోర్ట్ (ఆర్జీఐఏ) సీఐ బాల్ రాజ్ పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీలో మహర్షి ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొనముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం శంషాబాద్ లోని వినాయక దేవాలయం వద్ద మట్టి గణపతి సిఐ బాలరాజు, ఫౌండేషన్ చైర్మన్ కొనమొల శ్రీనివాస్ పంపిణీ చేశారు.గణపతి పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు మట్టి గణపతులను ఏర్పాటు చేయాలని అన్నారు. మట్టి గణపతులను పెట్టడం వల్ల పర్యావరణాన్ని కాపాడిన వారమవుతామన్నారు. గణపతి మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మండపాల వద్ద నిర్వాకులు ఎలక్ట్రికల్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు నందు గౌడ్, మురళి గౌడ్, పరంధాములు, గూడెపు అశోక్, జయసింహ, నరేందర్, హరికృష్ణ, రమేష్ రాథోడ్, నరసింహ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో రోడ్డు ప్రమాదం


### పీవీఎన్ఆర్ ఎక్స్ప్రెస్ వే ఫ్లై ఓవర్ పై కారు బోల్తా

### కారులో ఉన్న ఇద్దరికీ తీవ్ర గాయాలు

### అరాంఘర్ వైపు నుండి మెహిదీపట్నం వెళుతుండగా ఘటన







**రాజేంద్రనగర్, ఆగష్టు 26 (ప్రజా జ్యోతి)** అతివేగంగా కారు వెళుతూ ఒక్కసారిగా పార్టీ కొట్టి ఇద్దరికీ తీవ్ర గాయాలైన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పివిఎన్ఆర్ ఎక్స్ప్రెస్ వే ఫ్లై ఓవర్ పై చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మంగళవారం నాంపల్లికి చెందిన మహమ్మద్ ఖలీల్ తన (  3689) మహేంద్ర ఎక్స్‌ఎల్యు 300 కారు అరాంఘర్ వైపు నుండి మెహిదీపట్నం వెళ్లేందుకు పివిఎన్ఆర్ ఎక్స్ప్రెస్వే ఫ్లైఓవర్ పై వెళుతుండగా ఒక్కసారిగా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పరపల్లి 212 వద్ద ఫ్లైఓవర్ పై కారు అదుపుతప్పి డివైడర్ కు ఢీకొని పల్టీలు కొట్టింది. కారులో ఉన్న ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. ఘటన స్థలానికి చేరుకున్న ట్రాఫిక్ పోలీసులు ఫ్లైఓవర్ పై బోల్తా కొట్టిన కారును తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదాన్ని గల కారణం అతివేగం అజాగ్రత్తనే అయి ఉంటుందని భావిస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని

**ముందస్తు ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించిన**

**జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్**



**కలెక్టరేట్ మహేశ్వరం, ఆగస్టు 26, (ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఎప్పుడు ఎన్నికలు వచ్చిన సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో జిల్లా నోడల్ అధికారులు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీఓలు తదితరులతో ముందస్తు



ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల వారీగా పోలింగ్ బూతులు, ఓటర్ లిస్టులు, పోలింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బందికి సంబంధించి అన్ని సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఓటర్ జాబితాను కూడా సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం గణేష్ నిమజ్జనానికి సంబంధించి ఆయా మండలాల్లోని చెరువుల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని, నిమజ్జనం కొరకు గుర్తించిన చెరువులు, కుంటలు వద్ద భారీ కేడ్లు, క్రేన్లు అందుబాటులో ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు, ఎంపీడీవోలకు తెలియజేశారు.తదుపరి వనమహోత్సవంలో భాగంగా మండలాల వారిగా ఇచ్చిన లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, సంబంధిత నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ ఉద్యోగులపై వివక్షపై 28న ఎస్టీ కమిషన్ విచారణ

**లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్ సింగ్**



**హైదరాబాద్, ఆగస్ట్ 26 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ పోలీసు గృహ నిర్మాణ సంస్థలో ఎస్టీ ఉద్యోగుల పట్ల తీవ్ర వివక్ష జరుగుతోందని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోరిక ఈశ్వర్ సింగ్ ఆరోపించారు. జాతీయ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేసినప్పటికీ ఎండీ పనితీరులో మార్పు రాలేదని పేర్కొన్నారు. మంగళవారం బషీర్ బా గ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ గృహ నిర్మాణ సంస్థలో ఎస్టీ ఉద్యోగుల వివక్ష, అన్యాయాలపై జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ ఈనెల 28 న విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఎస్టీ కమిషన్ నోటీసులు అందజేసిందని తెలిపారు. ఈఈ నుంచి ఎస్ఈ సూపరింటెండెంట్ ఇంజనీర్ వరకు ప్రమోషన్లు రోస్టర్ ప్రకారం ఇవ్వకుండా అన్యాయం జరుగుతుందని అన్నారు. ఎస్టీ ఉద్యోగులకు న్యాయమైన ప్రమోషన్లు ఇవ్వాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలను జీవోకు అనుగుణంగా పరిశీలించాలన్నారు. వారం రోజుల్లో సమస్యలు పరిష్కరించకపోతే కేంద్ర గిరిజన, సోషల్ జస్టిస్ మినిష్టర్ రాందాస్ అథ్వాలే, రాష్ట్ర డిప్యూటీ సీఎం, చీఫ్ సెక్రటరీ, డీజీపీలను కలిసి ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# ఈనెల 30వ తేదీన పిజెటిఎయూలో ఎన్ఆర్ఐ/ఎన్ఆర్ఐ ప్రాయోజిత కోటా,పిజెటిఎయూ

**వెస్టర్న్ సిడ్ని యూనివర్సిటీల డ్యూయల్ డిగ్రీ కోర్సులకి వాక్ ఇన్ కౌన్సిలింగ్**

**రాజేంద్రనగర్, ఆగష్టు 26 (ప్రజా జ్యోతి)**

ఈనెల 30వ తేదీ ఉదయం 10 గంటలకు ఎన్ఆర్ఐ/ఎన్ఆర్ఐ ప్రాయోజిత కోటా బిఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్ ,బిఎస్సీ (ఆనర్స్) కమ్యూనిటీ సైన్స్,బిటెక్ (ఫుడ్ టెక్నాలజీ), బిటెక్( అగ్రికల్చరల్ ఇంజనీరింగ్) కోర్సులలో సీట్ల భర్తీకి వాక్ ఇన్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ ప్రకటించారు.

అదేరోజు అనగా 30వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ

విశ్వవిద్యాలయం మరియు వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీలు సంయుక్తంగా అందిస్తున్న డ్యూయల్ డిగ్రీ కోర్సు బిఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్ కోర్సులో ప్రవేశాల కోసం వాక్ ఇన్ కౌన్సిలింగ్ జరగనుందని రిజిస్ట్రార్ తెలిపారు. రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ విభాగంలో ఈ రెండు కౌన్సెలింగ్ లు నిర్వహించనున్నట్లు డాక్టర్ విద్యాసాగర్ వివరించారు. ఆసక్తిగల అభ్యర్థులు అన్ని ఒరిజినల్ ధృవపత్రాలు మరియు వెబ్ సైట్ లో సూచించిన రుసుమును తీసుకొని కౌన్సిలింగ్ కు హాజరుకావాలని ఆయన సూచించారు. పూర్తి వివరాల కొరకు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ ను సందర్శించగలరని రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజిద్దాం

**హెచ్ఎం ఉదయశ్రీ**



**యాచారం, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):** మట్టి గణపతుల్ని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అంటూ విద్యార్థులు స్వయంగా తయారు చేసిన మట్టి గణపతి ప్రతిమలను విద్యార్థులు ప్రదర్శించారు. వినాయక చవితి సందర్భంగా మంగళవారం మేడిపల్లి జడ్పీ హై స్కూల్లో విద్యార్థులు స్వయంగా మట్టి గణపతుల ప్రతిమల్ని తయారు చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఉదయశ్రీ మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతుల్ని పూజించాలని కోరారు. ఐదు మంది విద్యార్థులు ఉత్తమ గణపతి ప్రతిమలను రూపొందించారని వారికి బహుమతులు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థులు, పిఆర్జీ ఫౌండేషన్ అధ్యక్షులు పొద్దుటూరి రవీందర్ గుప్తా పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో అవగాహనను మరింత పెంచాలి

**మహేశ్వరం జోన్ డిసిపి సునీత రెడ్డి**

**గ్రీన్ ఫార్మాసిటీ పిఎస్ ఆకస్మిక సందర్శన, తనిఖీలు**

**పోలీసులు పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలి**

**పెండింగ్ కేసుల వేగవంత దర్యాప్తుకు మార్గదర్శకాలు**

**రికార్డులు, దర్యాప్తులో ఉన్న కేసుల వివరాల పరిశీలన**

**యాచారం, ఆగష్టు 26 (ప్రజాజ్యోతి):** నేరాల నియంత్రణ ధ్యేయంగా శాంతి భద్రతల పరిరక్షణకై పోలీసులు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని మహేశ్వరం జోన్



డిసిపి సునీత రెడ్డి అన్నారు. హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పిఎస్ ను మంగళవారం డిసిపి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసి పోలీసుల పనితీరు, పిఎస్ లోనున్న రికార్డులు, దర్యాప్తులో ఉన్న కేసుల వివరాలను పరిశీలించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పనితీరును పోలీసులు మరింత మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల్ని పరిష్కరించడంలో బాధ్యతా యుతంగా వ్యవహరించాలన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ప్రజల నమ్మకాన్ని పొందాలన్నారు. నేరాల నియంత్రణ, మహిళల పట్ల భద్రత, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి అవగాహన కార్యక్రమాలను పెంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ శుభ్రత, రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల వేగవంతమైన దర్యాప్తు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం వంటి అంశాలపై సిబ్బందికి విలువైన మార్గదర్శకాలను సూచించారు. ఏసీపి కేవీపీ రాజు, సిఐ సత్యనారాయణ, పలువురు పోలీసులు ఉన్నారు.

# రోడ్డు పనులు వెంటనే ప్రారంబించాలి

**సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు సిలివేరు రాజు**



**యాచారం, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):** సిపిఎం కాగజ్ ఘాట్ శాఖ ఆధ్వర్యంలో ఆగపల్లి నుండి మంచాల వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆ నాయకులు గ్రామంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు సిలివేరు రాజు ఇతరులు మాట్లాడారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన రోడ్డు ఇప్పటికి పూర్తి చేయక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ అన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రయాణికుల రాకపోకలకు రోడ్డు అవరోధంగా మారిందని అన్నారు. ఒక వైపు ప్రజా ప్రభుత్వం, ప్రజా పాలన అని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అవసరమైన పనులు చెయ్యడం లేదని విమర్శించారు. ఆగపల్లి నుండి మంచాల వరకు రోడ్డు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు

# సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ సెక్రటరీకి వినతి



**యాచారం, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):** సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కురుమిద్దలో నెలకొన్న గ్రామ సమస్యలపై గ్రామపంచాయతీ సెక్రటరీకి ఆ నాయకులు వినతి అందజేశారు. గ్రామంలోనీ క్రీడా మైదానంలో వెంచర్ల నిర్మించారని దీంతో క్రీడ మైదానం కు ఉపయోగం లేకుండా పోయిందనీ క్రీడా మైదానాన్ని అందుబాటులోకి తేవాలని కోరారు. కోళ్ల ఫారాలు ఊరికి సమీపంలో ఉండడం వలన కోళ్ల ఫారాల నుంచి వచ్చే వ్యర్థాలు దుర్వాసనతో ఈగలు దోమలు విజృంభిస్తున్నాయని తద్వారా ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని కోళ్ల ఫారాలను దూరంగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో వీధి కుక్కల బెడద విపరీతంగా పెరిగిపోయిందని కుక్కల బెడదతో చిన్నపిల్లలు మహిళలు భయపడే పరిస్థితి నెలకొందని సమస్యను పరిష్కరించాలన్నారు.

వైకుంఠధామంకు ప్రహరీ గోడ లేకపోవడంతో మృతదేహాలను దహనం చేస్తుండడంతో కళాశాల పాఠశాల విద్యార్థులు భయపడుతున్నారని ప్రహరీ గోడ, గేటు నిర్మించాలని కోరారు.

## హైదరాబాద్ పికిల్‌బాల్ లీగ్ వేలంలో

# స్టార్ ఆటగాళ్లు

**ఆల్ స్టార్స్ జట్టులో ఆసియాలో 8వ ర్యాంక్ పొందిన ఆటగాడు సమీర్ వర్మ..,**

**సీజన్ 1 ప్రారంభ లీగ్‌లో మెరవనున్న టెన్నిస్ ఏస్ విష్ణు వర్ధన్...**



**సోమాజిగూడ,ఆగస్టు26(ప్రజాజ్యోతి) :** ఆసియాలో 8వ ర్యాంక్ పొందిన భారత క్రీడా దిగ్గజాలు సమీర్ వర్మ, టెన్నిస్ ఏస్ విష్ణు వర్ధన్, కిదాంబి నందగోపాల్ వంటి స్టార్ ప్లేయర్స్ హైదరాబాద్ పికిల్‌బాల్ లీగ్ ప్రారంభ ఎడిషన్‌లో పాల్గొంటారని నిర్వాహకులు పేర్కొన్నారు. ఇది దేశం వేదికగా ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న క్రీడకు ఒక మైలురాయిగా నిలవనుంది. అగ్రశ్రేణి ఆటగాళ్ల ప్రాతినిధ్యం, భాగస్వామ్యం మొట్టమొదటి ఈ ఫ్రాంచైజ్ పోటీ స్థాయిని అత్యున్నతంగా ప్రదర్శిస్తుంది. ఇది ప్రాంతీయ భాగస్వామ్యాన్ని ఐ పి ఎల్ శైలి వినోదంతో మిళితం చేస్తుందన్నారు. సెంటర్ కోర్ట్ స్పోర్ట్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ రూపొందించిన ఈ లీగ్ అక్టోబర్ 10, 2025న ప్రారంభం కానుందని తెలిపారు. వేలంలో అగ్రగామిగా ఉన్న స్టార్ ఆటగాళ్లు సమీర్ వర్మ (ఆల్ స్టార్స్), శ్రీకర్ మోతుకూరి (క్రెడికాన్ మావెరిక్స్), వివేక్ రెడ్డి ప్రియదర్శిని (దాసోస్ డైనమోస్), జెనా చత్వాల్ (కీర్తి వారియర్స్), సాహితి పొన్నాల (నంది ఛార్జర్స్), హర్ష్ రణసరియా (స్టార్రీ స్మాషర్స్), నిఖిల్ తుమ్మలపల్లి (టెరామోర్ టైటాన్స్), రిషబ్ రామ (ది రాప్టర్స్) పికిల్ బాల్ స్టార్స్ గా నిలిచారు. అధికారిక బిడ్డింగ్ ప్రారంభమయ్యే ముందు కేటగిరీ లో ప్రతి ఒక్కరినీ వారి సంబంధిత ఫ్రాంచైజీలు డ్రాఫ్ట్ చేశాయన్నారు.

# బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి

**రెండు గంటల పాటు బీజాపూర్ రహదారిపై ధర్నా**

**రెండు మూడు కిలోమీటర్ల మేర స్తంభించిన ట్రాఫిక్ జామ్**

**స్పీకర్ హామీతో ధర్నా విరమించిన బాధితులు**



**చేవెళ్ల ఆగస్టు 26(ప్రజా జ్యోతి):** చేవెళ్లలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి కూతురు మృతి చెందిన హృదయ విధారకరమైన ఘటన స్థానికులను కలిచివేసింది. తన కూతురుని పాఠశాల నుంచి ఇంటికి తీసుకెళుతుండగా లారీ రూపంలో మృత్యువు వారిని కబలించింది. వికారాబాద్ జిల్లా కోటిపల్లి మండలం బీరేల్లి గ్రామానికి చెందిన తాండ్ర రవీందర్ (32) కూతురు కృప (13) చనిపోయిన విషయం తెలిసిందే. మంగళవారం మృతుడి భార్య కొడుకుతోపాటు కుటుంబ సభ్యులు గ్రామస్తులు చేవెళ్ల పోలీస్ స్టేషన్ ఎదుట బీజాపూర్ రహదారిపై మాకు న్యాయం చేయండి అని ధర్నా చేపట్టారు. మూడు గంటల పాటు అక్కడే బయట ఉంచడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. స్థానిక సీఐ భూపాల్ శ్రీధర్, షాబాద్ సీఐ



కాంతా రెడ్డి కల్పించుకొని సర్ది చెప్పే ప్రయత్నం చేసిన బాధితులు వినలేదు. మృతుని భార్య మాట్లాడుతూ.. ఇంటికి పెద్ద దిక్కు సంపాదించే భర్తను ఆప్యాయంగా పెంచుకున్న తన కూతుర్ని కోల్పోయానని తనకు న్యాయం చేయాలని న్యాయం జరిగే వరకూ ఇక్కడ నుంచి కదిలేది లేదని తేల్చి చెప్పారు. లేకుంటే నాపై నుంచి కూడా లారీ ఎక్కించి నన్ను కూడా చంపాలని ఆవేదన వ్యక్తం చేశారు. కోటి రూపాయలు నష్టపరిహారం తాను కాంట్రాక్టు పద్ధతిలో ఏఎన్ఎం ఉద్యోగాన్ని చేస్తున్నానని దానిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. తర్వాత అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ బాధితురాలితో ఫోన్లో మాట్లాడారు. ప్రభుత్వంతో మాట్లాడి కుటుంబాన్ని ఆదుకుంటానని హామీ ఇచ్చారు. కుటుంబానికి అండగా ఉంటానన్నారు. అయితే స్పష్టమైన హామీ ఇస్తేనే ఇక్కడి నుంచి లేస్తానని చెప్పడంతో సీఐ ఆమెకు హామీ పత్రాన్ని రాసిచ్చి ధర్నా విరమింప చేశారు.

# అన్నదాతలకు యూరియాను అందుబాటులో ఉంచాలి

**మండల కేంద్రంలో రైతులతో సిపిఎం శ్రేణుల ఆందోళన**

**బ్లాక్ మార్కెట్ లో యూరియా అధిక ధరలకు విక్రయం**

**యూరియా నిల్వలు చేసే దళారులపై చర్యలు తీసుకోవాలి**



**యాచారం, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):** అన్నదాతలకు యూరియా కొరత తీవ్ర సంక్షోభాన్ని సృష్టించడంతో రైతాంగానికి అవసరమైన యూరియాను ఖరీఫ్ సీజన్ లో అందుబాటులో ఉంచాలని ఆందోళనకు దిగారు. మంగళవారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ వద్ద సిపిఎం నాయకులు రైతులతో కలిసి ఆందోళనకు దిగారు. యూరియా కొరత గురించి నాయకులు ఎంఏఓ రవినాథ్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. కరీఫ్ సీజన్లో రైతులు ఎరువులకు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే యూరియా కొరత ఏర్పడిందన్నారు. అన్నదాతలకు అవసరమైన యూరియాను అందించి పంటల సాగుకు సహకరించాలని అన్నారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అవసరమైన యూరియా సరఫరాలో వివక్షను ప్రదర్శిస్తుందన్నారు. నెల రోజులు నాట్లు వేసి రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇప్పటికే 20 లారీల యూరియా మాత్రమే వచ్చిందని మరో 25 లారీల యూరియా రావలసి ఉందని అధికారులు చెప్పారన్నారు. బ్లాక్ మార్కెట్ ద్వారా అధిక ధరలకు యూరియా విక్రయించ బడుతుందన్నారు. యూరియా సరఫరాలో ఎన్నో సమస్యలు ఉన్నాయని అన్నదాతల సంక్షేమం కోసం పంటల సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతూ పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఖరీఫ్ సీజన్ కు ముందు యూరియా స్టాక్ సరిపడా ఉందని చెప్పినా యూరియా ఎక్కడని ప్రశ్నించారు. అక్రమంగా యూరియా నిల్వలు చేస్తున్న దళారులపై వ్యాపారులపై వెంటనే తనిఖీలు నిర్వహించడంతోపాటు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మండల సిపిఎం కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బ్రహ్మయ్య, రైతులు బోడ కృష్ణ, పలువురు రైతులు ఆందోళనలో పాల్గొన్నారు.

# ధ్యాన్ చంద్ ఎక్సలెన్సీ అవార్డు

**25కు మేజర్ కే.ఏ.శివ ప్రసాద్ ఎంపిక**

**ఈనెల 29 ధ్యాన్ చంద్ జయంతి, జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రధానం**



**హైదరాబాద్, ఆగస్ట్ 26 (ప్రజా జ్యోతి) :** ధ్యాన్ చంద్ ఎక్సలెన్సీ అవార్డు-25కు ప్రొఫెసర్ మేజర్ కే.ఏ.శివ ప్రసాద్ ఎంపికయ్యారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 29న జాతీయ, అంతర్జాతీయ ఆకీ క్రీడా కారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి, జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని క్రీడా క్రీడారంగ అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రొఫెసర్లకు, ఫిజికల్ డైరెక్టర్లకు మేజర్ ధ్యాన్ చంద్ ఎక్సలెన్సీ అవార్డు-25 ఉదయం 11 గంటలకు హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికల పురుషోత్తం ఈ అవార్డును శాలువా జ్ఞాపిక పూలమాల, ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించి అవార్డు ప్రధానం చేస్తారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త, పర్యావరణవేత్త, జాతీయ పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి మండలి సలహాదారులు లయన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ప్రత్యేక అతిధులుగా విచ్చేస్తారన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠిద్దాం

**గణపతి నవరాత్రులను శాంతియుతంగా జరుపుకొందాం**

**ఎతూముకుంట మున్సిపల్ కమిషనర్ ఎం.ఎన్.ఆర్.జ్యోతి**

**శామీర్ పేట్, ఆగస్టు 26,(ప్రజాజ్యోతి)** పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్ఠించి నవరాత్రులను వైభవంగా నిర్వహించుకుం దామని తూముకుంట మున్సిపాలిటీ కమిషనర్ ఎం. ఎన్. ఆర్ జ్యోతి పిలుపునిచ్చారు. వినాయక చవితిని పురస్కరించుకొని మంగళవారం కమిషనర్ జ్యోతి అధ్యక్షతన పురపాలకు సంఘం కార్యాలయంలో వినాయక నిమర్జన ఏర్పాట్లపై వార్డు ఆఫీసర్ లతో సమీక్షా సమావేశం నిర్వహించి, సిబ్బంది కి తగు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....ప్రతి పండుగ వెనుక ఓ మహోన్నత లక్ష్యం దాగి ఉందని, ప్రకృతి శక్తులన్నింటినీ ఆరాధించడం మన సంస్కృతిలో భాగంగా కొనసాగుతుందని తెలిపారు. మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్ఠించడం, తద్వారా పర్యావరణాన్ని కాపాడటంతో పాటు నీటి కాలుష్యాన్ని నివారించ వచ్చని తెలిపారు. ఐక్యతతో వినాయక నవరాత్రో త్సవాలను ఘనంగా జరుపుకొందామని పిలుపు నిచ్చారు.మున్సిపాలిటీ ప్రజలకు వినాయక చవితి శు భాకాంక్షలు తెలిపిన అనంతరం పురపాలక సంఘం సిబ్బంది కి మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు.






# నగరంలో అందుబాటులోకి మొదటి ఎంజి సైబర్ స్టర్

**తనయుడు అభిశ్రీ సత్యంకు శ్రీధర్ రావు బహుమానం**



**జూబ్లీహిల్స్,ఆగస్టు26(ప్రజాజ్యోతి) :** భారతదేశంలో ఆటోమొబైల్ రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించబడిందని ప్రతినిధులు పేర్కొన్నారు. దేశంలోనే మొట్టమొదటి ఇంపోర్టెడ్ ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ కార్ ఎంజి సైబర్ స్టర్ ను హైదరాబాద్‌లో డెలివరీ చేశారు. ఈ లగ్జరీ ఎలక్ట్రిక్ రోడ్‌స్టర్‌ను జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మాస్టర్ అభిశ్రీ సత్యం స్వీకరించాడు. ఈ విలువైన కారును తండ్రి శ్రీధర్ రావు తన కుమారుడికి ప్రత్యేక బహుమతిగా అందించారని పేర్కొన్నారు. ఆధునిక టెక్నాలజీ, అద్భుతమైన పనితనం, స్పోర్టీ డిజైన్ కలగలిసిన ఈ ఎంజి సైబర్ స్టర్ కారు భారత మార్కెట్లో అరుదైన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్లలో ఒకటిగా నిలిచిందని అన్నారు. భారతదేశంలో మొదటిసారి ఈ మోడల్ డెలివరీ కావడం కేవలం హైదరాబాద్‌కే కాకుండా దేశవ్యాప్తంగా ఆటోమొబైల్ ప్రేమికులకు గర్వకారణం అని అన్నారు.

# ప్రశాంత్ నగర్ సబ్-స్టేషన్ అప్‌గ్రేడ్

**: విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం**



**బాలానగర్, ఆగస్ట్ 26 (ప్రజా జ్యోతి) :** ప్రశాంత్ నగర్ ఐడిఏ, రాజీవ్ గాంధీ నగర్, శ్రీ శ్రీ నగర్ వంటి కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న కరెంటు సమస్యలకు ఎట్టకేలకు ఉపశమనం లభించింది. ఈ సమస్యకు టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషరఫ్ ఫారూఖీ చొరవతో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ పనులను సోమవారం ఉన్నతాధి కారులు పర్యవేక్షించారు. ఇందులో భాగంగా ఈ ప్రాంతంలోని 33/11 కేవీ సబ్-స్టేషన్‌లో కొత్తగా 16 ఎంవీఏ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. డీఈ బోయిన్పల్లి గోపాలరావు ఇచ్చిన సమాచారం మేరకు, ఈ కొత్త ట్రాన్స్‌ఫార్మర్ వల్ల వేలాది మంది ప్రజలకు, వ్యాపార సంస్థలకు నిరంతరాయంగా, స్థిరమైన విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు. సబ్-స్టేషన్ అప్‌గ్రేడ్ కార్యక్రమానికి ఎస్ఈ సికింద్రాబాద్- గోపయ్య, ఎస్ఈ స్కాడా సర్కిల్- దిలీప్‌కుమార్, డీఈ బోయిన్పల్లి గోపాలరావు, ఏడిఈ రంగారెడ్డి సతీష్ బాబు, డీఈ లైన్లు, డీఈ ఎంఆర్టీ, ఏడీలు, ఐడీపీఎల్ ఏఈలు, ఇంజనీర్లు, సిబ్బంది హాజరయ్యారు. స్థానిక ప్రజల దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించడంలో ఈ అప్‌గ్రేడ్ ఒక కీలక అడుగు అని ఏఈ అక్బర్ పేర్కొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలపై బీఆర్ఎస్ కార్పొరేటర్ చేసిన విమర్శలపై ఖండించిన భాషి పాక నాగమణి యాదగిరి

**శేరిలింగంపల్లి,ఆగస్ట్ 26 (ప్రజాజ్యోతి):** మట్టి వినాయక విగ్రహాల పంపిణీపై బిఆర్ఎస్ కార్పొరేటర్.కాంగ్రెస్ ప్రభుత్వం పై చేస్తున్న విమర్శలను ఖండిస్తున్నాం భాషిపాక నాగమణి యాదగిరి.వినాయక



చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ విషయంలో విపక్షాలు చేస్తున్న ఆరోపణలను వివేకానంద నగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ భాషిపాక నాగమణి యాదగిరి ఖండించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేయటం జరుగుతోంది.అయితే గత ప్రభుత్వంలో వందలాది విగ్రహాలను ఇప్పిస్తున్నామని చెప్పి పేపర్లకే పరిమితమై ఫోటోలకు ఫోజులిస్తూ అవినీతికి పాల్పడ్డారు ఎలాంటి అవినీతికి తావు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మట్టి వినాయక విగ్రహాలను సమర్థవంతంగా పంపిణీ చేస్తుందని వారన్నారు.అలాగే పర్యావరణాన్ని కాపాడటానికి ఈ ప్రభుత్వం కేవలం విగ్రహాల పంపిణీకే పరిమితం కాలేదు.చెరువుల పునరుద్ధరణ, పచ్చదనం పెంపు,ప్లాస్టిక్ వ్యతిరేక చర్యలు వంటి అనేక పథకాలు ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తోంది.కాబట్టి పర్యావరణ పరిరక్షణలో ప్రభుత్వం విఫలమైందని చెప్పడం నిరాధార ఆరోపణ మాత్రమే అన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠిద్దాం..

**గణపతి నవరాత్రులను శాంతియుతంగా జరుపుకొందాం**

**తూముకుంట మున్సిపల్ కమిషనర్ ఎం.ఎన్.ఆర్.జ్యోతి**



**శామీర్ పేట్, ఆగస్టు 26,(ప్రజాజ్యోతి)** పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్ఠించి నవరాత్రులను వైభవంగా నిర్వహించుకుందామని తూముకుంట మున్సిపాలిటీ కమిషనర్ ఎం. ఎన్. ఆర్ జ్యోతి పిలుపు నిచ్చారు. వినాయక చవితిని పురస్కరించుకొని మంగళవారం కమిషనర్ జ్యోతి అధ్యక్షతన పురపాలకు సంఘం కార్యాలయంలో వినాయక నిమర్జన ఏర్పాట్లపై వార్డు ఆఫీసర్ లతో సమీక్షా సమావేశం నిర్వహించి, సిబ్బంది కి తగు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....ప్రతి పండుగ వెనుక ఓ మహోన్నత లక్ష్యం దాగి ఉందని, ప్రకృతి శక్తులన్నింటినీ ఆరాధించడం మన సంస్కృతిలో భాగంగా కొనసాగుతుందని తెలిపారు. మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్ఠించడం, తద్వారా పర్యావరణాన్ని కాపాడటంతో పాటు నీటి కాలుష్యాన్ని నివారించవచ్చని తెలిపారు. ఐక్యతతో వినాయక నవరాత్రోత్సవాలను ఘనంగా జరుపుకొందామని పిలుపునిచ్చారు.మున్సిపాలిటీ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం పురపాలక సంఘం సిబ్బంది కి మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు.

# మట్టి గణపతులను పూజిద్దాం



**మన సంస్కృతిని కాపాడుకుందాం.**

**సికింద్రాబాద్ ఆగస్టు 26 (ప్రజా జ్యోతి)** వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకుడిని పూజించి మన హిందు సాంప్రదాయాలను కాపాడుకోవడమే కాకుండా పర్యావరణాన్ని కాపాడుదామని బ్రైట్ ఫ్యూచర్ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు కోరారు.బ్రైట్ ఫ్యూచర్ ఎన్ జి ఓ స్వచ్ఛంధ సంస్థకు చెందిన ప్రతినిధులు స్వయంగా స్వచ్ఛమైన మట్టితో గణపతి విగ్రహాలను తయారు చేసి మంగళవారం బోయినపల్లి, బాలానగర్, సికింద్రాబాద్ లలో స్టాళ్లను ఏర్పాటు చేసి ప్రజలకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి స్వర్ణ మాట్లాడుతు పర్యావరణానికి హానికలుగ కుండా విధంగా వినాయక చవితి పండుగను ప్రజలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలకు అనుగుణంగా మట్టి విగ్రహాల తయారీ,నిమజ్జనం జరగాలని,ఆ దిశగా ప్రజలను చైతన్య పరచడానికి ఈ మట్టి విగ్రహ ప్రతిమల పంపిణీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొంతమంది భక్తులు విగ్రహాలను ఉచితంగా తీసుకోకుండా తాము ఏర్పాటు చేసిన హుండీలో డబ్బులు వేసి విగ్రహాలను తీసుకువెళ్లడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు.పిఓపి రసాయనాల వల్ల కలిగే అనర్థాలపై యువత నడుం బిగించి మట్టి గణపతి విగ్రహాలను పూజించేలా ప్రోత్సహిస్తునట్లు తెలిపారు.

వినాయక చవితి ఉత్సావాల్లో కాలుష్యానికి కారణమై ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పద్ధతులను పక్కన పెట్టి పర్యావరణహిత గణపతులకు ప్రాధాన్యమిచ్చి భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి,నీరు, వాతావరణాన్ని అందిద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హెప్సిభ,దివ్య,ప్రియాంక, నవీన్,ఉమామహేశ్వరి,శ్రీదేవి,శివ,విజయ్,పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## దేప భాస్కర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన రామకృష్ణాపురం డివిజన్ కాలనీ సంక్షేమ సంఘం కాలనీ ప్రజలు



**మహేశ్వరం, ఆగస్టు 26, (ప్రజా జ్యోతి)**మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణ పురం డివిజన్ లోని పలు కాలనీ సమస్యల పరిష్కారానికై మహేశ్వరం నియోజకవర్గం దేప భాస్కర్ రెడ్డి వారి నివాసంలో రామకృష్ణాపురం డివిజన్ కాలనీ సంక్షేమ సంఘం కాలనీ ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి దీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న పార్కు, రోడ్ల సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంటనే క్షేత్ర స్థాయిలో సమస్యను పరిశీలించి పరిష్కార దిశగా తగిన చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగింది.వినాయక చవితి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో గణనాథుని ఆరాధించాలని నియోజకవర్గ ప్రజలందరిపై గణనాథుడి ఆశీస్సులు ఉండాలని, మీరు తలపెట్టే ఏ కార్యమైనా విఘ్నాలు లేకుండా చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రజలందరికీ వినాయక చతుర్థి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి రామకృష్ణ పురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పున్న గణేష్ నేత, ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత, బొడ్డుపల్లి మహేందర్, భరద్వాజ్, రామారావు, సాయి, శ్యాంసుందర్, పెద్దవూర సైదులు, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, విజయలక్ష్మి, సుజాత రెడ్డి, జగిని ఉమా తదితరులు పాల్గొన్నారు..

## పర్యావరణాన్ని కాపాడదాం
# మట్టి గణపతిని పూజిద్దాం

**పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతపై ప్రత్యేక అవగాహన కల్పించిన**

**శ్రీనివాస హైస్కూల్ ఉపాధ్యాయుల బృందం**



**మహేశ్వరం, ఆగస్టు 26,(ప్రజా జ్యోతి)** పర్యావరణాన్ని కాపాడదాం మట్టి గణపతిని ఆరాధిద్దాం అని శ్రీనివాస హైస్కూల్ ఉపాధ్యాయుల బృందం అన్నారు. కొంగరకలాన్ లో శ్రీనివాస హైస్కూల్లో విద్యార్థులందరికీ పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని శ్రీనివాస స్కూల్ మేనేజ్మెంట్ ఉపాధ్యాయులు నిర్వహించారు.స్కూలు విద్యార్థులకు ఉపాధ్యాయుల బృందం మట్టి గణపతిని ఉపయోగిద్దాం కాలుష్యాన్ని తగ్గిద్దాం" అనే నినాదంతో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.ప్రతి విద్యార్థి స్వయంగా మట్టిచే గణపతులను తయారు చేయడంకాలుష్యం వల్ల సమాజం ఎదుర్కొనే సమస్యలను విద్యార్థులకు వివరించడం జరిగింది. రేపు జరగబోయే గణేశ్ చతుర్థి పండుగ సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతుల బదులు మట్టి గణపతులను మాత్రమే వాడాలని విద్యార్థులందరికీ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.



# మా బతుకులకు భరోసా ఎవరు.....?

### కేశవరం క్రీమ్ లైన్ డైరీ ప్రొడక్ట్స్ వ్యర్థాల నుండీ కాపాడండి

### కేశవరం జెర్సీ కంపెనీ ముందు ఆందోళన చేపట్టిన తండా వాసులు

**శామీర్ పేట్, ఆగస్టు 26,(ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కేశవరం పరిధిలోని జెర్సీ కంపెనీ నుండి వెలువడే మురికి నీరు రోడ్డుపై వదలడంతో భరించలేనంత దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, మా బతుకులకు భరోసా ఎవరని నాగిసెట్టిపల్లి తండావాసులు కేశవరం జెర్సీ కంపెనీ ముందు మంగళవారం ఆందోళనకు దిగారు. జెర్సీ కంపెని వ్యర్థ జలాలు ప్రహరీగోడ ప్రక్క నుంచి








వదలివేస్తున్నారని దీంతో దోమలు, ఈగలు విజృంభించి తండావాసులు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జెర్సీ కంపెనీ గేట్ ముందు సెక్యూరిటీ గార్డు లేకపోవడంతో కంపెనికి చెందిన వాహనాలు, రోడ్డుపైకి వేగంగా రావడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపించారు. కంపెనీ నుంచి వదులుతున్న వ్యర్థ రసాయనాలు భూమిలోకి ఇంకి భూగర్భ జలాలు కలుషితమైతున్నాయని ఆరోపించారు. ఆ నీటితో పలు రకాల చర్మ రోగాలు వస్తున్నాయని, రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన కుక్కలను తండా పరిసర ప్రాంతాలలో వేయడంతో పరిసరాలు దుర్వాసనతో భరించలేని కంపుతో నిండిపోతున్నాయని తెలిపారు. రాత్రిపూట కంపెనీ నుంచి వెలువడే పొగతో భరించలేనంత వాసన వస్తుందని, పర్యావరణం దెబ్బతింటుందన్నారు. ఇప్పటికైన మున్సిపాల్ అధికారులు,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు కంపెనీలో వదులుతున్న విష రసాయనాలను పరీక్షలు చేసి కంపెనిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఫోటో వీడియోగ్రాఫర్ల ప్రమాణ స్వీకారోత్సవం

### పాల్గొన్న జిల్లా అధ్యక్షులు లింగాల శివలింగం గౌడ్





**చేవెళ్ల ఆగస్టు 26(ప్రజా జ్యోతి):** నూతనంగా ఎన్నుకోబడిన చేవెళ్ల మండల ఫోటో వీడియోగ్రాఫర్ల నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం చేవెళ్ల వైభవ్ పామ్ హౌస్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫోటో వీడియోగ్రాఫర్ల జిల్లా అధ్యక్షుడు లింగాల శివలింగం గౌడ్ పాల్గొన్నారు. అనంతరం నూతన పాలకవర్గం అధ్యక్షుడు కిషన్ కోరి, జనరల్ సెక్రెటరీ మల్లేష్, కోశాధికారి జనార్దన్, కార్యదర్శి వెంకటేష్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ తో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చేవెళ్ల మండల ఫోటో వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి సంఘానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా ఇన్చార్జ్ శేఖర్ గౌడ్, షాబాద్ మండల అధ్యక్షుడు మల్లేష్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, చేవెళ్ల మాజీ అధ్యక్షులు శివశంకర్, కురువ మల్లేష్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు దశరథ్ బలరాం నసీర్ మంగళ యాదయ్య, మంగలి వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు బాలు, చోటు, ఫోటోగ్రాఫర్ మహిపాల్ మహేష్ వెంకట్, ప్రశాంత్, రాఘవేందర్, ప్రవీణ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ విద్రోహ దినం సెప్టెంబర్ 1నీ విజయ వంతం చేద్దాం

### ఉద్యోగ జేఏసీ హైదరాబాద్ నగర శాఖ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో



**శేరిలింగంపల్లి,ఆగస్ట్ 26 (ప్రజాజ్యోతి):** తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యవర్గం ఆదేశాల మేరకు పెన్షన్ విద్రోహ దినం సెప్టెంబర్ 1 ఒకటో తారీకు లలిత కళాతోరణం సభకు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఉద్యోగ జేఏసీ హైదరాబాద్ నగర శాఖ చైర్మన్ కె.శ్రీకాంత్, కన్వీనర్ గండూరి వెంకట్ ఉద్యోగ జేఏసీ హైదరాబాద్ జిల్లా చైర్మన్ శ్రీ విక్రమ్, కన్వీనర్ ఎం.బి.కృష్ణ యాదవ్,టి జి ఓ జిల్లా కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్,టి జి ఓ హైద్రాబాద్ నగర శాఖ కార్యదర్శి నిరంజన్ రెడ్డి, టియన్జీవో సెంట్రల్ యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకటేశ్వర్లు,టియన్జీవో యూనియన్ హైద్రాబాద్ నగర శాఖ కార్యదర్శి పంతులు హరిక్రిష్ణ ఆధ్వర్యంలో డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ హైదరాబాద్ కార్యాలయంలో సిబ్బందితో గోడ పత్రికను ఆవిష్కరించారు. పెన్షన్ విద్రోహ దినం సెప్టెంబర్ 1 ఒకటో తారీకు లలిత కళాతోరణం నందు జరుగు నిరసన సభకు నల్ల రంగు వస్త్రాలు ధరించి తమ హక్కుల సాధనకై ఐక్యతతో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని, పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అమరేందర్, రాజు,వేణుమాధవ్, నరసింహచారి, నందిని, కవిత, బెరిల్,టి.జి.వో హైద్రాబాద్ జిల్లా టిజిఒ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ క్రొత్త విద్యా సాగర్,డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ హైదరాబాద్,సిటీ యూనిట్ అధికారులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ ఉద్యోగులపై వివక్షపై 28న ఎస్టీ కమిషన్ విచారణ

### లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్ సింగ్



**హైదరాబాద్, ఆగస్ట్ 26 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ పోలీసు గృహ నిర్మాణ సంస్థలో ఎస్టీ ఉద్యోగుల పట్ల తీవ్ర వివక్ష జరుగుతోందని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోరిక ఈశ్వర్ సింగ్ ఆరోపించారు. జాతీయ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేసినప్పటికీ ఎండీ పనితీరులో మార్పు రాలేదని పేర్కొన్నారు. మంగళవారం బషీర్ బా గ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ గృహ నిర్మాణ సంస్థలో ఎస్టీ ఉద్యోగుల వివక్ష, అన్యాయాలపై జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ ఈనెల 28 న విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఎస్టీ కమిషన్ నోటీసులు అందజేసిందని తెలిపారు. ఈఈ నుంచి ఎస్ఈ సూపరింటెండెంట్ ఇంజనీర్ వరకు ప్రమోషన్లు రోస్టర్ ప్రకారం ఇవ్వకుండా అన్యాయం జరుగుతుందని అన్నారు. ఎస్టీ ఉద్యోగులకు న్యాయమైన ప్రమోషన్లు ఇవ్వాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలను జీవోకు అనుగుణంగా పరిశీలించాలన్నారు. వారం రోజుల్లో సమస్యలు పరిష్కరించకపోతే కేంద్ర గిరిజన, సోషల్ జస్టిస్ మినిస్టర్ రాందాస్ అథ్వాలే, రాష్ట్ర డిప్యూటీ సీఎం, చీఫ్ సెక్రటరీ, డీజీపీలను కలిసి ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## సిపిఎం నేతల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి కిషన్**



యాచారం, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి): సిపిఎం నేతల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మున్సిపల్ కార్యదర్శి డి కిషన్ అన్నారు. అనాజ్ పూర్ లోని రైతులతో కలిసి సీలింగ్ భూముల. పరిశీలనకు వెళ్లిన సిపిఎం నేతలు, రైతుల్ని, ప్రజలను పోలీసులు అప్రజాస్వామికంగా అరెస్టులు చేయడాన్ని ఖండిస్తూ మంగళవారం తుర్కయాంజాల్ మున్సిపల్ కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు,తుర్కయాంజాల్ మున్సిపల్ కార్యదర్శి డి.కిషన్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య పాలన కొనసాగిస్తామని అధికారంలోకి వొచ్చి ఇప్పుడు నియంతృత్వంగా వ్యవహరించడం దుర్మార్గమైన చర్య అన్నారు. అప్పటి ప్రభుత్వం 125 మంది రైతులకు సీలింగ్ భూముల పట్టాలు ఇచ్చిందనీ అందులో కొందరికి పట్టా పాస్ బుక్ లు సైతం ఉన్నాయన్నారు. కొత్త చట్టం తెచ్చిన తర్వాత పాస్ బుక్ లను ఇవ్వకుండా, రైతుల వివరాలను ఆన్ లైన్ లో చేర్చకుండా తాత్సారం చేస్తూ ఇప్పుడు భూముల ధరలు పెరగడంతో కొందరు రాజకీయ నాయకులు అధికారులతో కుమ్మక్కై పేదల భూములను లాక్కునే మొదలెట్టడం అన్యాయం అన్నారు. రైతులకు న్యాయం చేయాలని ర్యాలీ నిర్వహిస్తుంటే సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీతో పాటు పార్టీ నాయకులను రైతులకు అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అన్నారు. వెంటనే రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ.







సికింద్రాబాద్ ఆగస్టు 26 (ప్రజా జ్యోతి) కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ఇందిరమ్మ నగర్ కు చెందిన బి విటల్ చారి కి 24వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు ను బోయినపల్లి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ టివన్ శ్రీనివాస్ మంగళవారం లబ్ధిదారునికి అందజేశారు.మాజీ మంత్రి,మెడ్చెల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి సహకారంతో త్వరితగతిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు అయిందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా వినాయక చవితి పండుగ పురస్కరించుకొని మార్కండేయ దేవాలయం అర్జున్ నగర్,కట్టమైసమ్మ,కృష్ణా నగర్ 2వ వార్డు రసూల్‌పూరలో భక్తులకు మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు.పర్యావరణ పరిరక్షణకై భక్తులు మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని,భవిష్యత్ తరాలకు మంచి బంగారు భవిష్యత్తు గల పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహ ప్రతిమలను నిషేధించాలని కోరారు.వినాయకుడి ప్రతిష్ట, నిమజ్జన సమయాల్లో భక్తులు సంయమనం పాటిస్తు వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షి oచారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అజయ్ యాదవ్,దేవల్లపల్లి శ్రీనివాస్,నాగరాజు, శ్యాంరెడ్డి, నర్సింహ,కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# “ఫెడరేషన్”లో నియంతృత్వ పోకడల్లేవ్..!







**టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య**

**ఫెడరేషన్‌లో నిబద్ధతగా కష్టపడే వారికే గుర్తింపు**

**మన ఐక్యతే వారికి సమాధానం**

**ఫెడరేషన్ ఎవరికి భయపడదు**

**రంగారెడ్డి జిల్లా టి డబ్ల్యూ ఎఫ్ 3వ జిల్లా మహాసభలను విజయవంతం చేద్దాంలి**

**టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా మహాసభ ఆహ్వాన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక**

**చైర్మన్ సిలువేరు సురేష్,**

**అధ్యక్షులు రఘుపతి,కార్యదర్శి శ్రీనివాస్ చారి**

మహేశ్వరం, ఆగస్టు 26,(ప్రజా జ్యోతి) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ లో ఇలాంటి నియంతృత్వ పోకడలు లేవని, జర్నలిస్టుల ఐక్యతనే సంఘం బలం బలగమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి వద్ద పావని ఫామ్ హౌజ్ లో రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫెడరేషన్ మూడవ మహాసభల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రఘు రాజశేఖర్ లు హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ, ఎం. సైదులు ఆధ్వర్యంలో జిల్లాలోని ఆయా నియోజకవర్గాల నుండి ఫెడరేషన్ సభ్యులు పెద్ద ఎత్తున హాజ౦య్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో జాతీయ కమిటీ సభ్యులు దేవేందర్, రంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్టులు గణేష్, శ్రీనివాసాచారి, చంద్రశేఖర్, సురేష్, ఎండి ఖాజా పాషా (కేపీ) జిల్లా కమిటీ సభ్యులు లక్కాకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డి, ఆంజనేయులు పలువురు నియోజకవర్గాల అధ్యక్ష, కార్యదర్శులు ఇతర జర్నలిస్టులు తమ అభిప్రాయాలను సద దృష్టికి తెచ్చారు. అనంతరం ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. వచ్చే నెల త్వరలోనే నిర్వహించనున్న టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభను కనీవినీ ఎరగని రీతిలో విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లాలో ఫెడరేషన్ బలోపేతం చేద్దామంటూ జర్నలిస్టులను కోరారు. జర్నలిస్ట్ హక్కుల సాధనకు రాజీలేని పోరాటాలతో ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. నియంతృత్వ ధోరణి పోకడలకు టిడబ్ల్యూజేఎఫ్ ఎల్లప్పటికీ దూరంగా ఉంటుందన్నారు. నిబద్ధతతో పనిచేసే వారికి సంఘంలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని సూచించారు. జర్నలిస్టుల అభీష్టం మేరకే కమిటీల ఎన్నిక ఉంటుందని గుత్తాధిపత్యం, ఇతర రికమండేషన్లు చెల్లవని చెప్పారు.

పనిచేసే వారికి పదవులు లభిస్తాయని సంఘం వారికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఇతర సంఘాలలో ఇలాంటివి చాలా అరుదని అన్నారు. ఇష్ట రాజ్యాంగ ఏకచత్రాధిపత్యంతో సొంత నిర్ణయాలు చలామణి అవుతాయని కానీ ఫెడరేషన్ మాత్రం ఒక నిజాయితీ నిబద్ధత కలిగి ఉంటుందని గుర్తు చేశారు.

ఫెడరేషన్ గత కొద్ది కాలంలో పెద్ద ఎత్తున బలోపేతం అవుతుందని తెలంగాణ రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో టీయూడబ్ల్యూజే ఐజేయు సంఘాల నుండి వలసలు పెరిగాయని జర్నలిస్టులు నిబద్ధత కలిగిన ఫెడరేషన్ సంఘానికి మద్దతుగా వస్తున్నారని ఇది ఎంతో శుభపరిణా మం అని బసవ పున్నయ్య అన్నారు. రంగారెడ్డి జిల్లా మూడవ మహాసభలు ఏ ప్రాంతంలో నిర్వహించిన రాష్ట్ర కమిటీకి అభ్యంతరం లేదని జర్నలిస్టుల అభిప్రాయమే రాష్ట్ర కమిటీ అభిప్రా యం అని స్పష్టం చేశారు. సంఘంలోని జర్నలిస్టుల్లో ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు ఇతర సంఘాల నాయకులు కుట్ర పన్నుతున్నారని వారి బారిన పడకూడదని సూచించారు. కనివిని ఎరుగని రీతిలో ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా మహాసభలు జరగాలన్నదే తమఅభిమతం అని తెలిపారు.

**రంగారెడ్డి జిల్లాలో ఫెడరేషను బలోపేతం చేస్తాం - ఎం. సైదులు**

రంగారెడ్డి జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ను జిల్లా బలోపేతం చూపిస్తామని రంగారెడ్డి జిల్లా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎం సైదులు ధీమా వ్యక్తం చేశారు. సన్నాహక కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభ కోసం వివిధ విభాగాల సన్నాహక కమిటీలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్యతో కలిసి ప్రకటించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో నియోజక వర్గాల్లో ఫెడరేషన్ ఎంతో బలపడుతుందని జిల్లాలో దాదాపు 400కు పైగా జర్నలిస్టులు సభ్యత్వం తీసుకోవడం శుభపరిణామం ఆయన అన్నారు. రాష్ట్ర కమిటీ సూచనలు సలహాలు మద్దతు ఎంతో అండగా నిలిచిందన్నారు. మహాసభలను విజయవంతం చేయడం కోసం ప్రతి జర్నలిస్టు బాధ్యత తీసుకోవాలని సూచించారు. చిన్న పెద్ద నాయకులు కార్యకర్తలు అనే భేదాభిప్రాయాలు లేకుండా ప్రతి ఒక్కరు ఐక్యతతో మహాసభలను విజయవంతం చేయాలని సైదులు సూచించారు.

**రంగారెడ్డి జిల్లా టిడబ్ల్యూఎఫ్ సమన్వయ సన్నాహక కమిటీ**

రంగారెడ్డి జిల్లా టిడబ్ల్యూఎఫ్ సమన్వయ సన్నాహక కమిటీనీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య ప్రకటించారు. ఇందులో అనేక విభాగాలకు సంబంధించిన కమిటీలను నిర్ణయించారు. ఆహ్వాన కమిటీ, ప్రచార కమిటీ, సభా ప్రాంగణ కమిటీ, భోజనాల నిర్వాహణ కమిటీలతో పాటు మరికొన్ని కమిటీలను వారు ప్రకటించారు.

ఇందులో ప్రధానంగా ఆహ్వాన కమిటీలో టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా తృతీయ మహాసభల ఆహ్వాన కమిటీ చైర్మన్ గా చిలివేరు సురేష్, అధ్యక్షులుగా వి.రఘుపతి, కార్యదర్శిగా శ్రీనివాసాచారి, కోశాధికారిగా నోముల శ్రీశైలం, ఉపాధ్యక్షులు శేరిబాయి గణేష్, లక్కాకుల రమేష్ కుమార్, యాదగిరి, ఆంజనేయులు, నరసింహారెడ్డి, సిహెచ్ రాజు, సురేందర్, డి.శంకర్, సహాయ కార్యదర్శిగా ఎం. సైదులు, జోగు శ్రీనివాస్, ఎస్.చంద్రశేఖర్, మిద్దెల సత్యనారాయణ, నరేష్, జగన్, తడక నరసింహ, రఘునందన్, ఈసీ మెంబర్లుగా వివిధ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఉన్నారు. గౌరవ అధ్యక్షులుగా బి. దేవేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అదే విధంగా జిల్లా మహాసభ నిర్వహణ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. సమన్వయ కమిటీ, ప్రచార కమిటీ,

జర్నలిస్టుల సమీకరణ తదితర కమిటీల తోపాటు 60 మందితో వివిధ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.